విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:130 | శుక్రవారం డిసెంబర్ 5 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00

రష్యాతో 2 బిలియన్ డాలర్ల సబ్‌మెరైన్ డీల్?

- ఈ క్రమంలో ఓ జలాంతర్గామి లీజుకు సంబంధించిన డీల్ కూడా ఖరారయ్యే అవకాశం ఉన్నట్లు పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.
- దీని విలువ దాదాపు రెండు బిలియన్ డాలర్లని తెలుస్తోంది.

పేజి 2లో

ప్రతి మూడు ఇండిగో విమానాల్లో రెండు ఆలస్యం..!

- ఈ సంస్థకు చెందిన ప్రతి మూడు విమానాల్లో రెండు ఆలస్యంగా నడుస్తున్నాయి.

పేజి 2లో ▶

'అదనపు సిబ్బందిని తీసుకోండి'.. బీఎల్‌వోల ఆత్మహత్యల వేళ 'సుప్రీం' సూచన

- ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కొనసాగుతున్న రాష్ట్రాల్లో బూత్ స్థాయి అధికారులు తీవ్ర పని ఒత్తిడికి గురవుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.
- పలువురు బీఎల్‌వోలు అనారోగ్యానికి గురి కావడం, రాజీనామాలు చేస్తుండటం, పలువురు ఆత్మహత్యకు పాల్పడుతున్న ఘటనలు కలవరపెడుతున్నాయి.

పేజి 2లో ▶

ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాలు.. 6 కంపెనీలకు ఎస్ఐపీబీ ఆమోదం

- ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాలు: ఆరు కంపెనీలకు ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాల కింద SIPB ఆమోదం తెలిపింది.
- తాజా సమావేశంలో రూ. 8.29 లక్షల కోట్ల పెట్టుబడులకు SIPB ఆమోదం తెలిపింది.
- మొత్తం ఎంవోయూలు: ఇప్పటివరకు రూ. 13.25 లక్షల కోట్ల విలువైన ఎంవోయూలు జరిగాయి.
- ఉపాధి కల్పన: ఈ పెట్టుబడుల ద్వారా 16.13 లక్షల మందికి ఉపాధి కలగనుంది.
- క్షేత్రస్థాయి అమలు: ఆమోదం పొందిన పెట్టుబడులను 45 రోజుల్లో క్షేత్రస్థాయిలో అమలు చేసేలా కార్యాచరణ రూపొందిస్తారు.
- పెట్టుబడుల పర్యవేక్షణ: పెట్టుబడులపై ఒక పోర్టల్‌ను ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని నిర్ణయించారు.

అమరావతి: ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాల కింద ఆరు కంపెనీలకు రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) ఆమోదం తెలిపింది. పెట్టుబడులపై పోర్టల్ ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని నిర్ణయించారు. నిర్ణీత కాలపరిమితిలో ఎంవోయూల అమలుకు వీలుగా చర్యలు చేపట్టాలని తీర్మానించారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 13వ ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. అనంతరం మంత్రులు టీజీ భరత్, కందుల దుర్గేశ్ మీడియాతో మాట్లాడారు. సీఐఐ సదస్సు, అంతకుముందు ఒప్పందాల్లో 50శాతం మేర ప్రక్రియ మొదలైనట్లు తెలిపారు.
"విశాఖ పరిధిలో రూ.1.69 లక్షల కోట్ల పెట్టుబడుల ప్రక్రియ మొదలైంది. అమరావతి పరిధిలో రూ.87 వేల కోట్లు, తిరుపతి పరిధిలో రూ.73 వేల కోట్ల పెట్టుబడులకు ప్రక్రియ మొదలైంది. తాజా సమావేశాల్లో రూ.8.29 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. 45 రోజుల్లో క్షేత్రస్థాయిలో అమలయ్యేలా కార్యాచరణ రూపొందిస్తాం. రూ.13.25 లక్షల కోట్లకు సంబంధించి ఎంవోయూలు జరిగాయి. పెట్టుబడుల ద్వారా 16.13 లక్షల మందికి ఉపాధి కలగనుంది.
దావోస్ ఫోరమ్‌కు ముందే వీలైనన్ని శంకుస్థాపనలు జరగాలని ఎస్ఐపీబీ నిర్ణయించింది. రూ. వెయ్యి కోట్లకు పైగా పెట్టుబడులకు డెడికేటెడ్ అధికారిని ప్రభుత్వం నియమిస్తుంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. పర్యాటక రంగంలో రూ.21 వేల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు జరిగాయి. విద్యుత్ రంగంలో రూ.4.54 లక్షల కోట్లు, ఇండస్ట్రీస్, కామర్స్‌లో రూ.2.02లక్షల కోట్లు, ఐటీ రంగంలో రూ.1.22 లక్షల కోట్లు, ఫుడ్ ప్రాసెసింగ్‌లో రూ.8,519 కోట్లు, సీఆర్‌డీఏకు సంబంధించి రూ.45 వేల కోట్లు, మారిటైమ్ బోర్డు కింద రూ.1.6 లక్షల కోట్ల మేర ఎంవోయూలు కుదిరాయి" అని మంత్రి టీజీ భరత్ తెలిపారు.

దుష్ప్రచారం చేయడం జగన్‌కు ఆనవాయితీ: మంత్రి కొల్లు రవీంద్ర

2లో

- జగన్‌పై విమర్శలు: మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ... దుష్ప్రచారం చేయడం వై.ఎస్. జగన్‌కు ఆనవాయితీగా వస్తోందని, ఆయన ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారని విమర్శించారు.
- విషం చిమ్మే ప్రయత్నం: రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధిలో ముందుకెళ్తుంటే, జగన్ విషం చిమ్మేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.
- నిందితుల సమర్థన: నకిలీ మద్యం కేసు నిందితుడు జోగి రమేశ్, పల్నాడు జంట హత్యల కేసు నిందితుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి లాంటి వారిని అద్భుత వ్యక్తులుగా చూపించడానికి ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు.

రాచకొండ కమిషనరేట్ల పోలీసు వెబ్‌సైట్లలోకి మాల్‌వేర్..?

2లో

ఐ బొమ్మ రవి పిటిషన్లపై ముగిసిన వాదనలు, తీర్పు రేపటికి వాయిదా

హైదరాబాద్: ఐ-బొమ్మ నిర్వాహకుడు ఇమంది రవి కస్టడీ పిటిషన్లపై కౌంటర్ దాఖలుచేసిన అతని తరఫు న్యాయవాదులు నాంపల్లి కోర్టులో వాదనలు వినిపించారు. ఇప్పటికే ఒక కేసులో రవిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు 8 రోజుల పాటు విచారించారని కోర్టుకు తెలిపారు.

పేజి 2లో ▶

తెలుగు చదువుకుంటేనే ఉద్యోగాలు ఇస్తామనాలి : వెంకయ్య నాయుడు

2లో

- తెలుగులో ఉత్తర ప్రత్యుత్తరాలు: ఇటీవల రామోజీరావు జయంతి సందర్భంగా, తెలుగు భాషలోనే ప్రభుత్వ కార్యక్రమాల్లో ఉత్తర ప్రత్యుత్తరాలు చేయాలని రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులను కోరగా, వారు చేస్తామని హామీ ఇచ్చారు. ఇది రామోజీరావుకు ఘన నివాళి

77 డీడీవో ఆఫీసులు ప్రారంభం

ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే గ్రామీణాభివృద్ధి శాఖ పని: పవన్

10 వేల మందికి పదోన్నతులు పంచాయతీరాజ్ పటిష్టానికి ఐటీ వింగ్ - పవన్ కల్యాణ్

చిత్తూరు: ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే గ్రామీణాభివృద్ధిశాఖ పని అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. చిత్తూరులో డివిజనల్ అభివృద్ధి అధికారి (డీడీవో) కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అదే కార్యక్రమంలో వివిధ జిల్లాల్లోని 77 డీడీవో కార్యాలయాలకు పవన్ వర్చువల్‌గా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.
"77 డీడీవో ఆఫీసులు ప్రారంభించడం సంతోషంగా ఉంది. ప్రజలకు సేవలందించడానికి, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఇవి ఉపయోగపడతాయి. రాష్ట్ర వ్యాప్తంగా 10వేల మందికి పైగా ఉద్యోగులకు పదోన్నతులు అందించాం. పంచాయతీరాజ్ వ్యవస్థ పటిష్టానికి ఐటీ వింగ్ ఏర్పాటు చేశాం"అని పవన్ అన్నారు.

5లక్షల కోట్ల భూ కుంభకోణంపై క్షేత్రస్థాయిలో పోరాడతాం:

- పారిశ్రామిక భూములను చౌకధరకు ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు.
- పారిశ్రామిక భూముల బదలాయింపు అంశంపై బీఆర్ఎస్ నిజనిర్ధారణ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్న క్రమంలో, కేటీఆర్ జీడిమెట్ల పారిశ్రామికవాడలో హమాలీలతో మాట్లాడారు.
- ఆరు నెలలుగా భూముల దోపిడీ జరుగుతోందని, పాలసీ ఇప్పుడు బయటకు వచ్చిందని ఆయన పేర్కొన్నారు.
- పోరాటం, డిమాండ్: రూ. 5 లక్షల కోట్ల భూదోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపిస్తూ, ఈ కుంభకోణంపై క్షేత్రస్థాయిలో పోరాడతామని, ప్రజల సొమ్ము ప్రజలకే దక్కాలని డిమాండ్ చేశారు.

హైదరాబాద్: పారిశ్రామిక భూములను చౌకధరకు ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. పారిశ్రామిక భూముల బదలాయింపు అంశంపై భారత రాష్ట్ర సమితి నిజనిర్ధారణ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నాయి.

పేజి 2లో ▶

సీనియర్ జర్నలిస్టు బూరం సంజీవ్ కు డాక్టరేట్ అవార్డు

కోరుట్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ మెట్ పల్లి డిసెంబర్ 04:

ఇబ్రహీంపట్నం మండలం గోదూరు గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ బూరం సంజీవ్ కు టొలాసో మెక్సికో (అమెరికా) యూనివర్సిటీ డాక్టరేట్ అవార్డు గురువారం ప్రకటించింది. బూరం సంజీవ్ గత కొన్ని సంవత్సరాలుగా జర్నలిస్టుగా పనిచేస్తూ వివిధ కథనాలు ప్రచురిస్తూ అనేక సమస్యల పట్ల స్పందించినందుకు బూరం సంజీవ్ కు జర్నలిస్టు విభాగంలో డాక్టరేట్ అవార్డు ప్రకటించినట్లు గురువారం పత్రికా ప్రకటనలు తెలిపారు. ఈ అవార్డును మహారాష్ట్ర ఔరంగాబాద్ లో ఈనెల 14వ తేదీన యూనివర్సిటీ అధికారులు అందించనున్నారు తనకు అవార్డు రావడానికి సహకరించిన రాష్ట్ర కోఆర్డినేటర్ కాయితిశంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు డాక్టరేట్ అవార్డు రావడం పట్ల బూరం సంజీవ్ ను పాత్రికేయులు వివిధ సంఘాల నాయకులు తదితరులు అభినందించారు

గ్రామపంచాయతీ స్థానిక పోటీ అభ్యర్థులు శాంతి యుతంగా ప్రచారం నిర్వహించుకోవాలి

జన్నారం ఎస్ ఐ గొల్లపెల్లి అనూష

ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ డిసెంబర్ 04

జన్నారం మండలం గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రత్యేకంగా తెలియజేయదలచినది ఏమనగా ఎవరైనా వ్యక్తులు పార్టీలను లక్ష్యంగా చేసుకొని గాని, వ్యక్తులను ఉద్దేశించి గాని తప్పుడు సమాచారాన్ని పంపిన్చడం, దుష్ప్రచారం చేయడం, సామూహిక ఉద్రిక్తతకు దారితీసే రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం, సోషల్ మీడియాలో లేదా ప్రజా వేదికలపై అసత్య ప్రచారం చేయడం చేస్తే అది ఎన్నికల నిర్వాహక చట్టాలకు విరుద్ధం.

ఇలాంటి చర్యలు చేపట్టిన వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోబడతాయి. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, ప్రజాస్వామ్య వ్యవస్థకు భంగం కలిగించే ప్రవర్తనపై వర్తించే న్యాయపరమైన సెక్షన్ల ప్రకారం సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేయబడును. అవసరమైతే అరెస్టులు కూడా చేపట్టబడును.

అందువల్ల ప్రతి అభ్యర్థి, ప్రతి పార్టీ కార్యకర్త, మరియు ప్రతి ఓటరు ఎన్నికల వాతావరణాన్ని ప్రశాంతంగా, శాంతియుతంగా కొనసాగించేందుకు సహకరించాలి.

అనుమానాస్పద ప్రచారాలు లేదా దుష్ప్రచారాలు గుర్తించిన పక్షంలో వెంటనే అధికారులకు తెలియజేయగలరు.

చట్టపరమైన చర్యల దృష్టిలో ఎవరూ మినహాయింపుకలిగినవారు కాదని కూడా తెలియజేస్తున్నాం.

ప్రజాస్వామ్యాన్ని కాపాడే కర్తవ్యభావంతో ఎన్నికలు జరిగేందుకు అందరూ సహకరించాలని జన్నారం మండలం ఎస్ ఐ గొల్లపెల్లి అనూష తెలిపారు.

యాత్ర నార్యస్తు పూజ్యంతే (మహిళలను గౌరవిద్దాం) లేడీస్ ఫస్ట్ ఇది భారతీయ నినాదం.

- గ్రామపంచాయతీ ఎన్నికల్లో దివ్య క్షేత్రం భద్రాద్రిలో ఇదే జరుగుతోంది.
- టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి మానె.రామకృష్ణ విజయం కోసం మానె సతీమణి లక్ష్మి కూటమి నేతల సతీమణుల ప్రచారం.

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 4
బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం

డిసెంబర్ 11వ తేదీన జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో దివ్య క్షేత్రం భద్రాచలంలో ఎన్నికల ప్రచారం అన్ని పార్టీలు జోరుగా, అన్ని పార్టీలు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నాయి.

ఇది ఇలా ఉండగా బిఆర్ఎస్, సిపిఎం, జిడిపి, ఆదివాసి సంఘాలు బలపరుస్తున్న భద్రాచలం సర్పంచ్ అభ్యర్థి మానె. రామకృష్ణ మరియు 20 వార్డు నెంబర్ల విజయం కోసం మానె. రామకృష్ణ సతీమణి శ్రీమతి లక్ష్మి బిఆర్ఎస్ జిల్లానేత రావులపల్లి. రాంప్రసాద్ సతీమణి పద్మ, సీతామహాలక్ష్మి, పూజల లక్ష్మి మొదలగు కూటమి మహిళా నేతలు సర్పంచి అభ్యర్థి మానె. రామకృష్ణ , మరియు వార్డు నెంబర్ల విజయం కోసం విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ ప్రచారంలో సర్పంచి అభ్యర్థి ఎన్నికల గుర్తయిన లేడీస్ పర్స్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లతో పాటు మహిళలను కూడా ప్రత్యేకంగా ఓట్లు అడుగుతూ కూటమి అభ్యర్థుల విజయం కోసం ప్రచారం నిర్వహిస్తున్నారు . సర్పంచి అభ్యర్థి గుర్తు లేడీస్ పర్స్ కావడంతో మహిళలు కూడా అనుకూలంగా స్పందిస్తున్నారని మహిళా అనేతలు తెలియజేశారు.

ఎండ్

దుష్ప్రచారం చేయడం జగన్‌కు ఆనవాయితీ:

మొదటి పేజీ తరువాయి

మంగళగిరి: దుష్ప్రచారం చేయడం జగన్‌కు ఆనవాయితీగా వస్తోందని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. జగన్ హయాంలో ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారని మండిపడ్డారు. రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధిలో ముందుకెళ్తుంటే విషం చిమ్మేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. మంగళగిరిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నకిలీ మద్యం కేసులో నిందితుడైన జోగి రమేశ్, పల్నాడు జంట హత్యల కేసులో నిందితుడైన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి లాంటి వారిని అద్భుత వ్యక్తులుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు.

“ పరకామణి కేసు నిందితులను సమర్థిస్తూ భక్తుల మనోభావాలను జగన్ దెబ్బ తీస్తున్నారు. పరిశ్రమల ద్వారా ఉపాధి కల్పించాలనే తపనతో కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. దుష్ప్రచారం చేస్తున్న జగన్‌ను ప్రజలు ఛీకొట్టి తరిమేశారు. గత ఐదేళ్లపాటు రైతులను పట్టించుకోని వైకాపాకి.. ఇప్పుడు వారి గురించి మాట్లాడే అర్హత లేదు. రైతులు తమ పంటలకు గిట్టుబాటు ధర రాక గతంలో తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఇప్పుడు రైతు పండించిన పంట మిల్లర్లకు చేరిన 24 గంటల్లోగా నగదును వారి ఖాతాల్లో జమ చేస్తున్నాం” అని కొల్లు రవీంద్ర అన్నారు.

5లక్షల కోట్ల భూ కుంభకోణంపై క్షేత్రస్థాయిలో పోరాడతాం: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలో జీడిమెట్ల పారిశ్రామికవాడలో కేటీఆర్ పర్యటించి హమాలీలతో మాట్లాడారు. ఆరు నెలలుగా భూముల దోపిడీ జరుగుతోందని, పాలసీ ఇప్పుడు బయటికొచ్చిందన్నారు. ప్రభుత్వం చేస్తున్న భూదోపిడీని కార్మిక సంఘాలు అడ్డుకోవాలన్నారు. రూ.5 లక్షల కోట్ల భూదోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రజల సొమ్ము ప్రజలకే దక్కాలని డిమాండ్ చేశారు. “రూ.5 లక్షల కోట్ల భూకుంభకోణంపై క్షేత్రస్థాయిలో పోరాడతాం. ఆషాఢం సేల్ వంటి ఆఫర్‌ను చూసి పారిశ్రామికవేత్తలు మోసపోవద్దు. రేవంత్‌రెడ్డి భూకుంభకోణంలో మీరు భాగం కావొద్దు. మా ప్రభుత్వం వచ్చాక ఆ భూములు వెనక్కి తీసుకుంటాం. రేవంత్‌రెడ్డి అవినీతి అనకొండ. దిల్లీకి మూటలు పంపేందుకు.. దోచుకునేందుకు కుట్ర చేస్తున్నారు. ఎవరి ప్రయోజనాల కోసం భూములను ధారాదత్తం చేస్తున్నారు?” అని కేటీఆర్ ప్రశ్నించారు.

ఐ బొమ్మ రవి పిటిషన్లపై ముగిసిన వాదనలు, తీర్పు రేపటికి వాయిదా

మొదటి పేజీ తరువాయి

ఒకే రకమైన కేసులో మళ్లీ కస్టడీ కోరతున్నారని, నిందితుడికి బెయిల్ రాకుండా పోలీసులు చూస్తున్నారని కోర్టు దృష్టికి తెచ్చారు. తండేల్, కుబేర సినిమాల పైరసీ కేసులకు సంబంధించి మరింత సమాచారం సేకరించాలని పోలీసులు తెలిపారు. ఇరువురి వాదనలు విన్న న్యాయస్థానం తీర్పు రేపటికి వాయిదా వేసింది. మరోవైపు రవి బెయిల్ పిటిషన్లపైనా వాదనలు ముగియడంతో తీర్పు రేపటికి వాయిదా పడింది.

రాచకొండ కమిషనరేట్ల పోలీసు వెబ్‌సైట్లలోకి మాల్‌వేర్..?

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పోలీసు వెబ్‌సైట్లు వారం రోజులుగా పనిచేయడం లేదు. వీటిలోకి మాల్‌వేర్ చొరబడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. వెబ్‌సైట్‌ను క్లిక్ చేస్తే గేమింగ్ అప్లికేషన్‌కు రీడైరెక్ట్ అవుతున్నట్లు గుర్తించారు. సర్వర్లను డౌన్ చేసి వాటిని నిర్వహిస్తున్న ఎన్ఐసీకి సమాచారం అందించారు. సమస్యను పరిష్కరించేందుకు రెండు కమిషనరేట్లలోని ఐటీ బృందాలు యత్నిస్తున్నాయి. వెబ్‌సైట్ల పునరుద్ధరణకు ఎన్ఐసీ పర్యవేక్షణలో ప్రతినిధులు పనిచేస్తున్నారు. వాటి సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేస్తున్నారు. మళ్లీ హ్యాకింగ్ కాకుండా అధునాతన ఫైర్‌వాల్స్‌ను ఐటీ బృందం సమీక్షిస్తోంది.

తెలుగు చదువుకుంటేనే ఉద్యోగాలు ఇస్తామనాలి

మొదటి పేజీ తరువాయి

మచిలీపట్నం: తెలుగు చదువుకుంటేనే ఏపీ, తెలంగాణలో ఉద్యోగం ఇవ్వాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. మచిలీపట్నంలోని కృష్ణా యూనివర్సిటీలో నిర్వహిస్తున్న ‘కృష్ణా తరంగ్ 2025’ ఉత్సవాలకు ఆయన హాజరై మాట్లాడారు.

“ఇటీవల రామోజీరావు జయంతి సందర్భంగా తెలుగు భాషలోనే ప్రభుత్వ కార్యక్రమాల్లో ఉత్తర ప్రత్యుత్తరాలు చేయాలని ఈ రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులను కోరాను. దీనికి వారు చేస్తామని హామీ ఇచ్చారు. ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులో ఉంటే.. అదే రామోజీరావుకు ఘన నివాళి. భారతీయ భాషలను కాపాడాలని ప్రధాని మోదీ ఆలోచన చేస్తున్నారు. ఆంగ్లేయులు వారి భాషను అధికార భాషగా చేసుకుని పాలన చేశారు. మనం తెలుగు వాళ్లం కాబట్టి తెలుగును పరిపాలన భాషగా చేయాలి. మెడికల్, ఇంజినీరింగ్ బోధన మాతృభాషలో జరిగేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. మన వాళ్లు ఇంగ్లీష్ మాట్లాడటం రాకపోయినా పేపర్ మీద రాసుకుని మాట్లాడతారు. ఆంగ్లంలో మాట్లాడితేనే గొప్ప అని భావిస్తున్నారు. ముందు మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వాలి.. తర్వాత సోదర భాషలు నేర్చుకోవాలి” అని వెంకయ్య నాయుడు అన్నారు.

పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లలో జోక్యం చేసుకోలేం: హైకోర్టు

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం కేటాయించిన రిజర్వేషన్‌ల వ్యవహారంలో దాఖలైన ఆరు పిటిషన్‌లపై విచారించిన హైకోర్టు ఇవాళ తీర్పు వెలువరించింది. పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. చట్టప్రకారం ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకోలేమని ధర్మాసనం తెలిపింది. ఎస్సీ, ఎస్టీ జనాభా లేని చోట కూడా ఆయా కులాలకు వార్డుమెంబర్లు, సర్పంచి రిజర్వేషన్లు కేటాయించారన్న పిటిషనర్లు కోర్టు దృష్టికి తెచ్చారు. 2011 జనాభా లెక్కల ప్రకారం సర్పంచి రిజర్వేషన్లు కేటాయించడం వల్ల తప్పులు దొర్లాయని తెలిపారు. రిజర్వేషన్లు కేటాయించిన చోట సంబంధిత కులానికి చెందిన వ్యక్తులు లేకపోతే ఎన్నికల నిర్వహించబోమని ఎన్నికల సంఘం కోర్టుకు తెలిపింది. ఎస్ఈసీ వాదనను రికార్డు చేసుకున్న హైకోర్టు.. పిటిషన్లపై విచారణ ముగించింది.

రష్యాతో 2 బిలియన్ డాలర్ల సబ్‌మెరైన్ డీల్?

మొదటి పేజీ తరువాయి

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటన వేళ ఇరుదేశాల మధ్య పలు రక్షణ, వాణిజ్య ఒప్పందాలు కుదిరే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఓ జలాంతర్గామి లీజుకు సంబంధించిన డీల్ కూడా ఖరారయ్యే అవకాశం ఉన్నట్లు పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. దీని విలువ దాదాపు రెండు బిలియన్ డాలర్లని తెలుస్తోంది.

ఈ జలాంతర్గామి కోసం దాదాపు పదేళ్లుగా చర్చలు జరుగుతున్నాయి. కానీ, ధర విషయంలో ఇన్నాళ్లు సయోధ్య కుదరలేదు. పుతిన్ పర్యటన వేళ ఈ చర్చలు ఓ కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. రెండేళ్లలో రష్యా దాన్ని భారత్‌కు అందించనున్నట్లు సమాచారం. ఇటీవల భారత నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ కె త్రిపాఠి మాట్లాడుతూ.. త్వరలో ఓ అటాక్ సబ్‌మెరైన్ సేవల్లోకి రానున్నట్లు తెలిపారు. నావికాదళంలో ఇప్పటికే ఉన్న రెండింటి కంటే అది పెద్దదని తెలిపారు. అంతకు మించి వివరాలేమీ వెల్లడించలేదు.

ప్రతి మూడు ఇండిగో విమానాల్లో రెండు ఆలస్యం..!

మొదటి పేజీ తరువాయి

దేశంలోని కీలకమైన విమానయాన సంస్థ ఇండిగో సేవల్లో తీవ్ర అంతరాయం కొనసాగుతోంది. ఈ సంస్థకు చెందిన ప్రతి మూడు విమానాల్లో రెండు ఆలస్యంగా నడుస్తున్నాయి. గత రెండు రోజుల్లోనే ఈ సంస్థకు చెందిన దాదాపు 300కు పైగా విమానాలు రద్దు కావడం గమనార్హం .

పౌర విమానయాన మంత్రిత్వశాఖ లెక్కల ప్రకారం.. ఇండిగో రోజుకు మొత్తం 2,200 విమానాలను నడుపుతోంది. వీటిల్లో డిసెంబరు 2న కేవలం 35% మాత్రమే సరైన సమయానికి నడిచాయి. ఇక అదేరోజు ఇండిగో కంటే మెరుగ్గా ప్రభుత్వ అధీనంలోని అలయన్స్ ఎయిర్ సంస్థ విమానాలే 38% సరైన సమయానికి ప్రయాణించాయి. ఇటీవల ఇండిగోకు సంబంధించిన విమానాలు రద్దీ అవడం, లేదా ఆలస్యం కావడం ఎక్కువయ్యాయి. వీటిలో దిల్లీ- ముంబయి, దిల్లీ- బెంగళూరు, ముంబయి- బెంగళూరు వంటి కీలక మార్గాల్లో ప్రయాణించేవే ఎక్కువగా ఉన్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. చిన్నచిన్న సాంకేతిక సమస్యలు, ప్రతికూల వాతావరణం, విమానాశ్రయాల్లో రద్దీతో పాటు సిబ్బంది కొరత వల్ల ఇలా జరుగుతుందని విమానయాన సంస్థ ప్రతినిధి పేర్కొన్నారు.

100కు పైగా ఇండిగో విమానాల రద్దు

బుధవారం దిల్లీ ఎయిర్‌పోర్టులోనే దేశీయ, అంతర్జాతీయంగా నడిచే 38 ఇండిగో విమానాలు రద్దయ్యాయని అధికారులు తెలిపారు. ముంబయి విమానాశ్రయంలో కూడా దాదాపు 33 విమానాలది ఇదే పరిస్థితి అని వెల్లడించారు. మొత్తంగా గత రెండు రోజుల్లో దేశవ్యాప్తంగా 300కు పైగా విమానాలు రద్దయినట్లు పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని ఇండిగో ఓ ప్రకటనలో తెలిపింది. క్రమంగా తమ విమానాలు పునరుద్ధరించనున్నామని వెల్లడించింది. విమానాల రద్దు కారణంగా ప్రభావితమైన ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర్చేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపింది. 48 గంటల్లో తమ కార్యకలాపాలు సాధారణ స్థితికి వస్తాయని తెలిపింది. ఇక, విమానాల ఆలస్యం నేపథ్యంలో పౌర విమానయాన మంత్రిత్వశాఖ ఎయిర్ సేవా పోర్టల్‌లో ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఒక్క రోజులోనే ఇండిగో సంస్థపై 100కు పైగా ఫిర్యాదులు వచ్చినట్లు తెలుస్తోంది. పైలట్ల కొరతే దీనికి ప్రధాన కారణమని డైరెక్టరేట్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) తెలిపింది. కొనసాగుతున్న రద్దీలను పరిశీలిస్తున్నామని, సమస్యను పరిష్కరించేందుకు సంస్థతో కలిసి పనిచేస్తున్నామని పేర్కొంది. దీనిపై విచారణ జరుపుతామని వెల్లడించింది.

‘అదనపు సిబ్బందిని తీసుకోండి’..

బీఎల్‌వోల ఆత్మహత్యల వేళ ‘సుప్రీం’ సూచన

మొదటి పేజీ తరువాయి

ఈ నేపథ్యంలో సంబంధిత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సుప్రీం కోర్టు కీలక సూచనలు చేసింది. బీఎల్‌వోల పని గంటలను తగ్గించేందుకు అదనపు సిబ్బందిని నియమించే అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని చెప్పింది.నిర్ణీత సమయంలో విధులు నిర్వర్తించనందుకుగానూ బీఎల్‌వోలపై బలవంతపు చర్యలు తీసుకోవద్దంటూ ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని కోరుతూ నటుడు విజయ్‌కు చెందిన టీవీకే పార్టీ సుప్రీం కోర్టు ను ఆశ్రయించింది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. తీవ్ర పని ఒత్తిడి కారణంగా అనేక మంది బీఎల్‌వోలు మరణించారని, విధులు నిర్వర్తించడంలో విఫలమైతే వారిపై కేసులు కూడా నమోదు చేస్తున్నారని టీవీకే తరఫు న్యాయవాది వాదించారు. ఈ నేపథ్యంలో కొన్ని సూచనలు జారీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీఎల్‌వోలపై పని ఒత్తిడిని తగ్గించేందుకు అదనపు సిబ్బందిని నియమించడాన్ని రాష్ట్రాలు పరిగణించొచ్చని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు.“బీఎల్‌వోలు పనిభారం, ఇతర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే.. రాష్ట్ర ప్రభుత్వం పరిష్కార చర్యలు తీసుకోవచ్చు. వారి పని గంటలు తగ్గించేందుకు అదనపు సిబ్బందిని తీసుకోవడాన్ని పరిగణనలోకి తీసుకోవచ్చు. ఎస్ఐఆర్ విధుల నుంచి తమను మినహాయించాలని ఎవరైనా కోరితే.. అటువంటి కేసులను విడివిడిగా పరిశీలించి, వారి స్థానంలో మరొకరిని భర్తీ చేయొచ్చు. ఎస్ఐఆర్ కోసం అవసరమైన సిబ్బందిని కేటాయించాల్సిన బాధ్యత సంబంధిత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలపై ఉంది. అవసరమైతే వారి సంఖ్య పెంచొచ్చు” అని సుప్రీం కోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది.

పశ్చిమ బెంగాల్, తమిళనాడు సహా 12 రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లో ప్రస్తుతం ‘ఎస్ఐఆర్’ ప్రక్రియ కొనసాగుతోంది. దాదాపు 5.32 లక్షల మంది బూత్ స్థాయి అధికారులు ఈ ప్రక్రియలో పాల్గొంటున్నారు. ఈ క్రమంలో బీఎల్‌వోలు తీవ్ర సవాళ్లు ఎదుర్కొంటున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, మమతా బెనర్జీ సహా పలు విపక్ష పార్టీల నేతలు ఈసీ తీరుపై విమర్శలు గుప్పిస్తున్నారు. బూత్ స్థాయి అధికారులపై పని ఒత్తిడి తీవ్రంగా ఉంటోందని, అందుకే అనారోగ్యం బారినపడుతున్నారని ఆరోపిస్తున్నారు.

చలి కాలంలో డ్రైవర్లు తీసుకోవలసిన జాగ్రత్తలపై జిల్లా ఎస్పీ సూచనలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 4

మహబూబాబాద్ జిల్లా లో చలి కాలంలో డ్రైవర్లు తీసుకోవలసిన జాగ్రత్తలపై జిల్లా ఎస్పీ సూచనలుపొగమంచు వలన రోడ్డు, వాహనాలు, పాదచారులు, జంతువులు, మరియు సిగ్నల్స్ సరిగ్గా కనిపించవు. ఈ కాలంలో డ్రైవర్లు ముందు ఉన్న వాహనాలు మరియు ఆగి ఉన్న వాహనాలు ఎంత దూరం ఉన్నాయో అంచనావేయడం కష్టం అవుతుంది. ఈ చలి కాలంలో డ్రైవర్లు ఈ క్రింద తెలిపిన జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలను నివారించవచ్చు. గమ్యస్థానానికి వెళ్ళవలసిన క్రమంలో కొద్దిగా ముందుగానే బయలుదేరండి. (పొగమంచు వలన ఆలస్యం అయ్యే ప్రమాదం ఉంది కనుక ముందుగా బయలుదేరితే డ్రైవింగ్ చేస్తున్నప్పుడు తొందరగా వెళ్ళాలనే ఆలోచనను నివారించవచ్చు). అతివేగాన్ని మరియు ఓవర్ టేకింగ్ నివారించండి. (ముందుగా ఉన్న వాహనాలు మరియు రోడ్డు కనిపించకపోవడం వలన మరియు వేగంగా వెళ్ళడం వలన వాహనం కంట్రోల్ తప్పే ప్రమాదం మరియు ఓవర్ టేకింగ్ వలన ముందున్న వాహనం ఎంత దూరంలో ఉందో అంచనావేయడం కష్టం). లోబీమ్ లైట్లను వాడండి. (పొగ మంచు వలన హై బీమ్ లైట్ల నుండి వచ్చే కాంతి విచ్చిన్నమై ముందు చూడడం కష్టం అవుతుంది. లోబీమ్ లైట్లు ఉండటం వలన వెనుక లైట్లు, మిగతా వాహనదారులకు క్లియర్ గా మీ వాహనం ఎంత దూరంలో ఉందో తెలుస్తుంది. ఫాగ్ లైట్లు(ఫోగ్ లైట్స్) ఉన్న యెడల, వాటిని వాడవలసినదిగా విజ్ఞప్తి). ముందు ఉన్న వాహనానికి మీ వాహనానికి మధ్య సురక్షిత దూరాన్ని ఉంచండి. (దాని వలన ముందున్న వాహనం సడన్ బ్రేక్ వేసినా మరియు వాహనం ఎక్కడ ఉందో అంచనా వేయడంలో తప్పు జరిగినా, ముందున్న వాహనాన్ని ఢీకొట్టడాన్ని నివారించవచ్చు). నిర్దేశించబడిన లేన్లలో వాహనాన్ని నడపండి. (ఇష్టం వచ్చినట్లు లేన్ క్రమశిక్షణ లేకుండా నడపడం వలన ముందున్న వాహనాలను గుర్తించడం కష్టం అవుతుంది). వాహనాన్నినడిపేటప్పుడు కొద్దిగా కిటికీ అద్దాలను దించండి. (అద్దాలను దించడంవలన పొగమంచు ఒకేదగ్గర కేంద్రీకృతం కాకుండా విచ్ఛిన్నం అవుతుంది. దాని వలన డ్రైవర్ దృష్టి మెరుగు పడుతుంది). కొన్నిసార్లు పొగమంచు ఎక్కువ ఉన్న ప్రాంతాలలో కాసేపు వాహనాన్ని ఆపి మరల వాహనాన్ని నడపండి. (మీకు ముందు ఉన్న వాహనాలు, రోడ్డు సరిగ్గా కనిపించకపోతే వాహనాన్ని నడపవద్దు. లేనియెడల ముందున్న వాహనం ఎంతదూరం ఉందో అంచనా వేయడం కష్టం. గమ్యస్థానానికి వెళ్ళే తొందరలో తప్పులు చేయవద్దు). మీ వాహనం ముందు కిటికీ అద్దాలను వెనుక ఉన్న అద్దాలను శుభ్రంగా ఉంచుకోండి. (పొగమంచు అద్దాలను కవర్ చేయడం వలన దృష్టి తగ్గుతుంది. మీ వాహనం యొక్క వైపర్లను, డీఫ్రాస్టర్లను అవసరాన్ని బట్టి వాడుతూ అద్దాలను క్లియర్ గా ఉంచండి). ముందుగా ఇన్డికేటర్లను ఉపయోగించండి. (మీరు ఎటువైపు వెళుతున్నారో వెనుక వచ్చే వాహనానికి ముందుగా తెలిసేటట్లు జాగ్రత్త తీసుకోండి. లేని యెడల వెనుక వచ్చే వాహనం ముందున్న వాహనం ఎటు వెళుతుందో అంచనావేయడంలో తప్పు చేయవచ్చు. వెనుక వచ్చే డ్రైవర్లకు కొంత సమయం ఉండేటట్లు ఇండికేటర్లతో సిగ్నల్ ఇవ్వండి). సడన్ బ్రేకింగ్ వేయడాన్ని నివారించండి. (చలికాలంలో రోడ్డు తడిగా ఉండటంవలన వాహనాలు స్కిడ్ అవడం మరియు స్లిప్ అవ్వడం జరుగుతుంది. నిర్దిష్ట స్పీడ్ తో వాహనాలను నడపడం వలన, స్లిప్పరీ రోడ్ల నుండి వాహనాలు స్కిడ్ కాకుండా నివారించవచ్చు. సడన్ బ్రేక్ లు వేయడం వలన స్లిప్పరీ రోడ్ మీద వాహనం అదుపు తప్పేప్రమాదముంది. అందుచేత బ్రేక్ లను నెమ్మదిగా అప్ప్లయ్ చేయండి).

జిల్లాలో కార్మిక శాఖ రెగ్యులర్ అధికారులను నియమించాలి: యల్క సోమయ్య గౌడ్

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 5
హుజూర్నగర్ సూర్యాపేట జిల్లా
నియోజకవర్గం ఆర్సీ అలవాల రవికుమార్

రాష్ట్ర ప్రభుత్వం కార్మికులను దృష్టిలో పెట్టుకొని కార్మిక శాఖ లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని సీఐటీయూ భవన నిర్మాణ కార్మిక సంఘ పట్టణ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ పాల్గొని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సూర్యాపేట జిల్లాలోని తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ మండలిలో ఇప్పటివరకు సుమారు 1 లక్ష 36 వేలకుపైగా భవన నిర్మాణ కార్మికులు నమోదయ్యారని, అయితే వారి సంక్షేమ కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు జిల్లాలో ఒక్క రెగ్యులర్ అధికారి లేరని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల కొరత కారణంగా కార్మికుల రెన్యువల్ ప్రక్రియ తీవ్రంగా ప్రభావితమైందని, ఇప్పటికే 65 వేలకుపైగా కార్మికులు రెన్యువల్ కోల్పోయిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. అందువల్ల ఖాళీగా ఉన్న సంక్షేమ శాఖ పోస్టులను తక్షణమే భర్తీ చేసి, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. అలాగే డిసెంబర్ 7, 8, 9 తేదీలలో మెదక్ పట్టణంలో జరగనున్న సీఐటీయూ రాష్ట్ర నాలుగవ మహాసభలకు ప్రతినిధిగా హుజూర్నగర్ పట్టణానికి చెందిన ఆయనను రాష్ట్ర కమిటీ ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ధనావత్ నెహ్రూ, పెయింటింగ్ వర్కర్స్ నాయకులు తురక నరేష్, అమరబోయిన నాగేంద్రబాబు, యమాల శ్రీను, బాబా, సారయ్య, కుంచె సైదమ్మ, కోటయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

హస్త కళా అనేది చేతులతో చేసే కళాఖండాల ప్రదర్శన

-మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (డిసెంబర్.04)

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-గ్రేటర్ హైదరాబాద్ ఎల్బీనగర్ జోన్ ఘట్కేసర్ ఘనపూర్ లోని చైల్డ్ గార్డెన్ సెంటర్ చిన్నారు చేసిన "హస్త కళా ప్రదర్శన" సందర్శించిన ఘట్కేసర్ మున్సిపాల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ హస్త కళా అనేది చేతులతో చేసే కళాఖండాల ప్రదర్శన.ఇందులో చేనేత వస్త్రాలు,చెక్క బొమ్మలు,గిరిజన కళలు వంటివి ఉంటాయి.ఇలాంటి ప్రదర్శనలు తెలంగాణ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఏర్పాటు చేయడం జరిగింది, ప్రపంచ వ్యాప్తంగా చాలా పురాతనమైన కళా రూపం.భారతదేశంలో ప్రతి రాష్ట్రానికి ప్రత్యేకమైన వస్త్రాలు,బొమ్మలు ఉన్నాయి.కొండపల్లి బొమ్మలు,దేవుని ప్రతిమలు,గాజులు లాంటివి తయారు చేసి వారి కళా ఇలా అందుబాటులో తీసుకువచ్చారని,ఉపాధ్యాయులు సైతం చిన్నారుల కు ట్రయినింగ్ ఇవ్వడం జరుగుతుంది అని తెలుపుతూ.అనంతరం చిన్నారులకు బిస్కెట్ చాక్లెట్ ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్,ఎస్సై హీన,యూత్ అధ్యక్షులు బొక్క సంజీవ్ రెడ్డి,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా జూనియర్ కబడ్డీ జట్టుకు బీబీనగర్ యువ క్రీడాకారులు

యాదాద్రి భువనగిరి జిల్లా (డిసెంబర్.04)

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అడ్డగూడూరు మండలం జానకిపురం గ్రామంలో నిర్వహించిన జూనియర్ బాలుర జిల్లా జట్టు సెలెక్షన్ ట్రయల్స్ లో బీబీనగర్ గ్రామానికి చెందిన యువ క్రీడాకారులు అంబటి అర్జున్,టి.శివ అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించి జిల్లా జట్టులో స్థానం దక్కించుకున్నారు.జిల్లా వ్యాప్తంగా 100 మందికి పైగా క్రీడాకారులు హాజరైన ఈ ఎంపికల్లో అంబటి అర్జున్ మరియు టి.శివ తమ రైడింగ్,డిఫెన్స్ నైపుణ్యాలతో మెరిసి సెలెక్టర్ ల దృష్టిని ఆకర్షించారు.ఎంపికైన క్రీడాకారులు ఈనెల 5 నుంచి 7 వరకు మహబూబ్ నగర్ జిల్లా జరిగే 31 జిల్లాల 51వ రాష్ట్రస్థాయి జూనియర్ బాలుర కబడ్డీ పోటీలలో యాదాద్రి భువనగిరి తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు అని జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి పూల నాగయ్య (రిటైర్డ్ పి.డి) వెల్లడించారు.అర్జున్ మరియు శివ ప్రతిభను తీర్చిదిద్దడంలో కోచ్ రాము యాదవ్ కీలక పాత్ర పోషించినందుకు గ్రామ ప్రజలు మరియు యువత ఆయనను అభినందించారు.రాబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో అర్జున్,శివ మరింత శ్రేష్ఠ ప్రతిభ కనబర్చి,జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించాలని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేశారు.

49 ఏజి సర్వీసు సేవలను సద్వినియోగం చేసుకోండి : రాణిగంజ్ డిపో మేనేజర్ ఏ.శ్రీధర్

సికింద్రాబాద్ ,04 డిసెంబర్, జనసముద్రం న్యూస్..

సికింద్రాబాద్ నుండి ఆరాంఘర్ ఎక్స్ రోడ్ వరకు నూతన సర్వీసు 49 ఏజి ను ప్రారంభం చేయడం జరిగిందని గురువారం రాణిగంజ్ డిపో మేనేజర్ ఏ.శ్రీధర్ తెలిపారు. సికింద్రాబాద్ మీదుగా ప్యాట్ని , పారడైజ్, రసూల్ పుర, ప్రకాష్ నగర్, శ్యామ్లాల్, సోమాజిగూడ, రాజ్ భవన్, ఖైరతాబాద్, లకిడికపూల్, నాంపల్లి, అఫ్జల్గంజ్, హైకోర్టు, బహదూర్పుర, జూపార్క్, ఆరాంఘర్ వరకు సర్వీస్ ఉంటుందని అన్నారు . ప్రజలందరూ టీజీఎస్ఆర్టీసీ అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగపరచుకోవాలని రాణిగంజ్ డిపో మేనేజర్ ఏ. శ్రీధర్ కోరడం జరిగినది.

మాడుగుల ప్రభాకర్ రెడ్డి తల్లి మాడుగుల లక్ష్మమ్మ దశదిన కర్మ పాల్గొన్న చింతల రెడ్డి బుడిగ బిక్షం గౌడ్

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా

పోచంపల్లి మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి గారి తల్లి మాడుగుల లక్ష్మమ్మ గారి దశదిన కర్మ కార్యక్రమం పెదగూడెం గ్రామంలో జరిగింది ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి మరియు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ వారి నివాసానికి వెళ్ళి వారి కుటుంబాన్ని పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాలవేసి అర్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కాంధాటి భూపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పార్టీ పోచంపల్లి మండల అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి,పోచంపల్లి పట్టణ అధ్యక్షుడు వెంకటేష్,మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్,మాజీ మున్సిపల్ చైర్మన్ లింగస్వామి, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కుతాడి సురేష్,నోముల ఉపేందర్ రెడ్డి,మోతే మనోహర్ ఉన్నారు

గంగారం సర్పంచ్ గా నామినేషన్ దాఖలు చేసిన వీరా నాయక్.

మహేశ్వరం, డిసెంబర్ 4,జన సముద్రం న్యూస్ :

గంగారం గ్రామ సర్పంచ్ గా మునావత్ వీరా నాయక్ గురువారం సిరిగిరి పురం పంచాయతీ కార్యాలయంలో తన నామినేషన్ ను దాఖలు చేశారు. గంగారం గ్రామ ప్రజలు సర్పంచ్ గా మరోసారి అవకాశం కల్పిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆయన తెలిపారు.

గురుకుల్ పూర్వ వైభవంలో భాగంగా ఉత్తరాల ఉద్యమం

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (డిసెంబర్.04)

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ గురుకుల్ పూర్వ వైభవంలో భాగంగా ఉత్తరాల ఉద్యమం ప్రారంభించిన పూర్వ విద్యార్థి విద్యార్థులు ఘట్కేసర్ అభివృద్ధి ప్రదాత మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఉత్తరాల ఉద్యమంలో భాగంగా ప్రతి రోజు ఉత్తరాలను పోస్ట్ కార్డు ద్వారా గురుకుల్ చరిత్రను వివరిస్తూ గురుకుల్ ఆస్తులను కాపాడాలి,అలాగే గురుకుల్ పాఠశాల,కళాశాలను అభివృద్ధి చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మరియు రాష్ట్ర మంత్రులకు,ఎమ్మెల్యేలకు గురువారం నాడు 209 వ రోజున ఉత్తరాలను పోస్ట్ ద్వారా పంపించడం జరిగింది.

గ్రామ పంచాయతీ ఎన్నికల ఖర్చుపై అధికారుల వివరణ

ఎల్కతుర్తి డిసెంబర్ 04 (జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని గురువారం రైతు వేదికలో ఎన్నికల అధికారులు ఎంపీడీవో విజయ్ కుమార్ సీనియర్ ఆడిటర్ కృష్ణవేణి పంచాయతీరాజ్ జేఈ ఉమామహేశ్వరి రావు పర్యవేక్షణలో సర్పంచ్,వార్డు మెంబర్ అభ్యర్థుల ఎన్నికల ఖర్చు వివరాలను వివరించారు. ఇందులో సర్పంచ్ అభ్యర్థులు రూ 5 వేల నుండి రూ1,50,000 వరకు వార్డు మెంబర్లు రూ 5000 నుండి రూ30,000 వేల వరకు ఖర్చు చేయవచ్చని తెలిపారు, ఏమైనా ఖర్చు చేసే విషయాలలో సందేహాలు ఉంటే సీనియర్ ఆడిటర్ కృష్ణవేణి (9963215075) నీ సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, వర్డ్ నంబర్ పోటీ అభ్యర్థులు అధికారులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత జిల్లా లక్ష్యంగా పనిచేయాలి::

●రైల్వే, బస్ స్టేషన్లు లలో నిఘా పెంచి ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలి,

●అన్ని విద్యాసంస్థలు బహిరంగ ప్రదేశాలలో మాదకద్రవ్యాల నిరోధక పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని,

●జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 4 మహబూబాబాద్

జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా చేయడంలో అధికారులు, పోలీసు శాఖ సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ రెవెన్యు అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ తో కలిసి నేషనల్ నార్కోటిక్స్ కో-ఆర్డినేషన్ జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎవరైనా మాదక ద్రవ్యాల రవాణా, వినియోగం చేస్తే ఎన్డీపీఎస్ చట్టం ప్రకారం శిక్షార్హులవుతారని తెలిపారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు ముఖ్యంగా యువతను దృష్టిలో ఉంచుకుని జిల్లాలోని కళాశాలల్లో పోలీసు శాఖ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మాదకద్రవ్యాల అలవాటుకు ఎవరూ బానిసలు కారాదని, ముఖ్యంగా యువత మేల్కొని డ్రగ్స్‌ను వదులుకోవాలని సూచించారు. వైద్య, ఆరోగ్యం, రెవెన్యూ, విద్య, అటవీ, డ్రగ్స్ తదితర శాఖల అధికారులు అందరూ పోలీసు శాఖతో సమన్వయం చేసుకుని మాదక ద్రవ్యాల నియంత్రణకు కృషి చేయాలని తెలిపారు. జిల్లాలోని రెవెన్యూ, మార్కెటింగ్, అటవీ, పోలీసు అన్ని చెక్‌పోస్టుల్లో పటిష్ట నిఘా పెట్టాలని చెప్పారు. డిగ్రీ, ఇంటర్మీడియట్ కాలేజీల ప్రిన్సిపాల్స్, ఎంఈవోలతో శిక్షణా అవగాహన కార్యక్రమాలు చేయాలని, అలాగే అందరూ వైద్యాధికారులు, ఏరియా హాస్పిటల్స్, సీహెచ్‌సీలలో ఎక్కడైనా మాదక ద్రవ్యాలు సేవించి ఎవరైనా వస్తే అలాంటి వారి వివరాలను పోలీసు శాఖకు అందజేయాలని సూచించారు. అలాగే వీఆర్ఏ, వీఆర్వోలకు గ్రామాల్లో డ్రగ్స్ సేవిస్తున్న వారి వివరాలను తెలియజేసేలా తగు ఆదేశాలు జారీ చేయాలని ఆర్డీవోలకు సూచించారు.

జిల్లాలో విస్తృత ప్రత్యేక తనిఖీలు నిర్వహించి డ్రగ్స్ ల నాణ్యత ప్రమాణాలు, మందుల చిట్టి లేకుండా మందులు లేకుంటే ఎట్టి పరిస్థితిలో మందులు పంపిణీ చేయబడదని సంబంధిత మెడికల్ షాపుల యజమానులకు తెలిపాలని అన్నారు,

సమావేశంలో డీఎస్పీ తిరుపతి రావు,ఎక్సైజ్ శాఖ అధికారి కిరణ్ కుమార్ , ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశీ రామ్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ ఉమారాణి, తదితరులు పాల్గొన్నారు.

బాల స్వస్థ కార్యక్రమం మరియు డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ పై

●డాక్టర్ బి రవి రాథోడ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సమీక్ష సమావేశం

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్.04

గురువారం జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ , రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం మరియు డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న స్కూల్స్ ఉన్నవిద్యార్థులందరినీ పరీక్షించి, ఏమైనా రుగ్మతలు ఉంటే, జిల్లాలోని డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ కు పంపించాలని, రిఫరల్ కేసులను గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో గాని, ఎంజీఎం హాస్పిటల్ గాని పంపించే విధంగా కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా మానసిక రుగ్మతలు ఉంటే, కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ వద్ద కౌన్సెలింగ్ తీసుకోవాలని, అదేవిధంగా పిల్లలకు దంతాల సమస్యలు ఉన్న, వినికిడి సమస్యలు ఉన్న, జిల్లాలోని ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ కి పంపించి చికిత్సలు అందించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుమన్ కళ్యాణ్, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్,డాక్టర్ సతీష్, కె.వి.రాజు హెల్త్ ఎడ్యుకేటర్, హెచ్ఈఓ రామకృష్ణ, డి ఈ ఐ సీ సిబ్బంది, ఆర్ బి ఎస్ కే వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు..

చిన్నగూడూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా కాంగ్రెస్ పార్టీ నుండి బత్తేం రమేష్

●అధికారికంగా ప్రకటించినా ఎమ్మెల్యే రామచంద్రనాయక్

మహబుబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 4

కాంగ్రెస్ పార్టీ నుండి చిన్నగూడూరు గ్రామం పార్టీ అధ్యక్షుడు బత్యెం రమేష్ ను గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ అధికారికంగా ప్రకటించడం జరిగింది రామచంద్రనాయక్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలు నుండి సర్పంచి లేక గ్రామాల్లో అనేక సమస్యలు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సర్పంచులు లేకుండా కూడా మా కార్యకర్తలు సొంత ఖర్చులతోటి గ్రామ అభివృద్ధికి సహకరించారని నిజ మైన కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు వెన్నుదండగా ఉంటుందని బత్యెం రమేష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి గ్రామ అభివృద్ధికి గ్రామ ప్రజలు సహకరించాలని డాక్టర్ రామచంద్రనాయక్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రావుల రంగారెడ్డి, చిన్నగూడూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లు మాజీ వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, మాజీ సర్పంచి కంచనపల్లి విరమ్మ వెంకన్న , ఎసిసెల్ మండల నాయకులు వడ్లకొండ ఆదాం, సుదగాని నాగేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గాడిపెల్లి జివన్, జినక శేఖర్, గాడిపెల్ల అనిల్, నిరంజన్, శ్రీనివాస్, వెంకన్న,తథీతరులు పాల్గొన్నారు

మానవత్వాన్ని చాటుకున్న రోటరీక్లబ్

●వికలాంగునికి కింటా బియ్యం, బట్టలు అందజేత

●కృత్రిమకాలుకు పూర్తి సహాయ సహకారం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 4

మహబూబాబాద్ధర్మన్న కాలనీ.

ఎన్నో సామాజిక సేవలు నిర్వహిస్తున్న మహబూబాబాద్ రోటరీక్లబ్ మరోమారు మానవత్వాన్ని చాటుకుంది. ప్రమాదవశాత్తు కాలు కోల్పోయి దయనీయ జీవితం గడుపుతున్న ధర్మన్న కాలనీకి చెందిన సుధాకర్ కుటుంబానికి ఆసరాగా నిలిచింది. సంస్థ అధ్యక్షులు వేమిశెట్టి కిషోర్ కుమార్, సెక్రెటరీ జంగాల విజయ్ కుమార్, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సభ్యులు వద్దుల సురేందర్ రెడ్డి ఆర్థిక సహాయంతో కింటా బియ్యంతో పాటు బట్టలను అందజేసినట్లు ట్రెజరర్ శంతన్ రామరాజు తెలిపారు. ఈసందర్భంగా అధ్యక్షులు వేమిశెట్టి కిషోర్ కుమార్ మాట్లాడుతూ గత నెల ముప్పయో తేదీన రోటరీక్లబ్ నిర్వహించిన మెగాక్యాంపు ద్వారా సుధాకర్ అనే నిరుపేద వికలాంగునికి కృత్రిమకాలు అమరుస్తున్నట్టు తెలిపారు. అత్యంత దుర్భరంగా ఉన్న అతని ఆర్థిక స్థితికి చలించిపోయిన రోటరీక్లబ్ సభ్యులు వంట సామగ్రి అందించి వారికి ధైర్యాన్ని చెప్పామన్నాడు. రోటరీక్లబ్ అంటేనే భరోసా, నమ్మకం అని అన్నాడు. మానుకోట జిల్లాలో గత రెండు దశాబ్దాలుగా అలుపెరుగని సేవలు అందిస్తున్నామని అన్నాడు. జిల్లాలో పాఠశాలలకు, తండాలకు, ఏజన్సీ ప్రాంతాలకు, మారుమూల ప్రాంతాల్లో సైతం రోటరీ సేవలు విస్తరించాయని అన్నాడు. స్ఫూర్తిదాయకమైన సేవల్లో మహబూబాబాద్ రోటరీక్లబ్ ముందుకెళ్తోందని అన్నాడు.

అనంతరం సహాయం అందుకున్న సుధాకర్ కుటుంబం రోటరీక్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఇంకా ఈకార్యక్రమంలో ట్రెజరర్ శంతన్ రామరాజు, సీనియర్ రొటేరియన్లు బిక్కి వెంకటేశ్వర్లు, బొనగిరి గిరిధర్ గుప్తా, వల్లాల రమేష్, వనమాల సురేష్, అచ్చ శ్రీనివాస్ తోపాటు బాధిత కుటుంబ సభ్యులు స్వప్న, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

అమీర్ పేట గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోతుల మల్లమ్మ..

మహేశ్వరం, డిసెంబర్ 4, జనసముద్రం న్యూస్ :

అమీర్ పేట్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోతుల మల్లమ్మ గురువారం నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి అందజేశారు. గ్రామ ప్రజలు ఆశీర్వదించి అభిమానించి గెలిపిస్తే గ్రామాన్ని సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దుతానని ఆమె వెల్లడించారు. ఈ సందర్భంగా మల్లమ్మ తనయుడు పోతుల నర్సింగ్ పటేల్ మాట్లాడుతూ..గత కొన్ని సంవత్సరాలుగా ఉప సర్పంచ్ గా ఉండి గ్రామానికి ఎన్నో సేవలు చేశానని ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలను చేసి గ్రామాన్ని అగ్ర భాగాన నిలుపుతానని ఆయన పేర్కొన్నారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధిస్తాననే నమ్మకం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు. గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములై గ్రామ సర్పంచిగా గెలిపించాలని ఆయన కోరారు.

ప్రశాంత వాతావరణంలో స్థానిక సంస్థల ఎన్నికలు

ఎండపల్లి నామినేషన్ సెంటర్ ని పరిశీలించిన జగిత్యాల డీఎస్పీ రఘు చందర్

జగిత్యాల డిసెంబర్ 04 జన సముద్రం జిల్లా ప్రతినిధి

ధర్మపురి నియోజకవర్గంలో మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ లు జరుగుతున్న సందర్భంగా ఈరోజు జగిత్యాల డిఎస్పి రఘుచందర్ ఎండపల్లి మండలంలోని ఎండపల్లి నామినేషన్ కేంద్రము,రాజారంపల్లి ఎలక్షన్ కేంద్రాలను సందర్శించి భద్రత ఏర్పాట్లు పర్యవేక్షించి,సిబ్బందికి తగు సూచనలను సూచించారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినామని తెలిపినారు. డీఎస్పీ వెంట ధర్మపురి సీఐ రాం నరసింహారెడ్డి,వెల్గటూర్ ఎస్సై పి ఉదయ్ కుమార్,ధర్మపురి ఎస్సై%-%2 రవీందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

భద్రాద్రిలో 'మానే' విస్తృత ప్రచారంలి ...!

పెద్ద ఎత్తున స్వాగతిస్తున్న ప్రజలు.

టిఆర్ఎస్, సిపిఎం, జిడిపి, ఆదివాసి జేఏసీ కూటమికి వస్తున్న స్పందన తోమానె విజయంఖాయమని విశ్లేషకులఅభిప్రాయ0 దీంతో ప్రచారాన్ని ఉదృతం చేస్తున్న కూటమి నేతలు.

జన సముద్రం న్యూస్ డిసెంబర్ 4 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం

భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ స్థానం దాదాపు బిఆర్ఎస్ పరమైనట్లేనని ప్రజల ఆశీర్వాదాన్ని చూస్తే అలాగే అనిపిస్తోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. బిఆర్ఎస్, సిపిఎం, గోండ్వానా దండకారణ్య పార్టీ, ఆదివాసి జేఏసీ సంయుక్త కూటమిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్న విషయం ప్రజలకు తెలిసిందే, ప్రజలందరి తో సన్నిహితంగా ఉండే,బిఆర్ఎస్ బలపరుస్తున్న విద్యావంతుడు, సౌమ్యుడుఅయినమా నెరామకృష్ణ సర్పంచ్ అభ్యర్థిగాకావడంతో పట్టణంలో నిర్వహిస్తున్న ప్రచారానికి పెద్ద ఎత్తున ప్రజల నుంచి స్పందన లభిస్తోంది. గురువారం భద్రాచలం పట్టణంలోని 9,11,18,19, 20 వార్డుల్లో మానే రామకృష్ణ సుడిగాలి పర్యటన చేశారు.ఆయా వార్డుల్లో ప్రజలు మానేకు బ్రహ్మరథం పట్టారు.

భద్రాచలాన్ని అన్ని హంగులతో తీర్చిదిద్దు తామని ప్రజలకు తెలిపారు.

ఈ సందర్భంగా మానే మాట్లాడుతూ... తనకు సర్పంచిగా అవకాశం ఇస్తే భద్రాచలం పట్టణాన్ని అన్ని హంగులతో తీర్చిదిద్దుతానని వెల్లడించారు ఎప్పటికప్పుడు సమస్యలను తక్షణమే పరిష్కరించి పుణ్యక్షేత్రం అంగరంగ వైభవంగా ఉండేలా శక్తి వంచన మేరకు కృషి చేస్తానన్నారు మానే గెలుప అభివృద్ధికి మలుపు.రావులపల్లి రాంప్రసాద్ బిఆర్ఎస్ అభ్యర్థి మానే గెలుపు అభివృద్ధికి మలుపు అని బిఆర్ఎస్ సీనియర్ నేత రావులపల్లి రాంప్రసాద్ అన్నారు. భద్రాచలం పట్టణంలోని లంబాడి కాలనీ, రిక్షాకాలనీ, జగదీష్ కాలనీలలో గురువారం ఆయన పర్యటించారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచార సరళని ఆయన పరిశీలించారు. నాయకులకు, కార్యకర్తలకు తగు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ ఈ ఎన్నికలు ధర్మానికి, అధర్మానికి మధ్య జరుగుతున్న ఎన్నికలని కొందరు ధన దాహంతో కుట్రలకు ప్రయత్నిస్తున్నారని అటువంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మానే గెలుపు తథ్యమని దీన్ని ఎవరు ఆపలేరని ఆయన వెల్లడించారు. బి.ఆర్.ఎస్, సిపిఎం,గోండ్వాన దండకారణ్య పార్టీ, ఆదివాసి జెఏసి పార్టీ నాయకులు, కార్యకర్తలు పట్టణంలోని అన్ని వార్డులు తిరుగుతూ తమ కూటమి పార్టీలకు చెందిన సర్పంచ్,వార్డు మెంబర్లను గెలిపించుకోవటానికి పట్టణంలోని అన్ని వార్డుల్లో విస్తృత ప్రచారం చేస్తున్నారని మా కూటమిని ప్రజలు స్వాగతిస్తున్నారని కూటమి నేతలు తెలిపారు.

చిరు వ్యాపారి -చిరు సహాయం

శ్రీ ఫుట్ వేర్ యజమాని బబ్లూ భాయ్ దాతృత్వం

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర డిసెంబర్ 04,

మన సంపాదనలో కొంత పేదలు కూ సహాయం అందిస్తే దేవుని దీవెనలు తప్పకుండా ఆ సహాయం చేసిన వ్యక్తి కి దక్కుతాయి అని మన పూర్వికులు ద్వారా తెలుసుకున్నాం

సరిగ్గా అదే బాటలో మానవ సేవే మాధవ సేవగా భావిస్తు.. చంద్రునికో -నూలు పోగు లాగా కొంత పేద కుటుంబం అపదలో వుంది అని తెలిసి హృదయం చలించి పోయి ఈ చిన్న సహాయం అందించినారు మధిర కు చెందిన శ్రీ శ్రీ ఫుట్ వేర్ యజమాని బబ్లూ భాయ్

వివరాల్లోకి వెళితే మధిర పట్నం లో సాయి బాబా గుడి రోడ్ లొ వున్నా శ్రీ శ్రీ ఫుట్ వేర్ యజమాని బబ్లూ భాయ్ దెందుకూరు కాలనీ లో దీర్ఘాకాలిక అనారోగ్యం తో తెలంగాణ ప్రభుత్వం హాస్పటల్లో వైద్యం పొంది బెడ్ రిటర్డ్ గా వున్న గొల్లమందల నిఖిల్ కు రెండు నెలలకు సరిపడ బియ్యం సరుకులు లంకా కొండయ్య ద్వారా ఆ కుటుంబం నేపథ్యం తెలుసుకొని వారికి డాక్టర్ పృథ్వి రాజ్నాయక్, సీ హెచ్ ఓ వెంకటేశ్వర్లు కొండయ్య చేతులు మీదగా వారికీ నిత్య అవసర సరుకులు అందించినారు

ఈ సహాయం చేసిన శ్రీ శ్రీ ఫుట్ వేర్ యజమాని బబ్లు గార్కి ఆ కుటుంబం హృదయం పూర్వక కృతజ్ఞతలు తెలిపారు ఇలాంటి సహాయకార్యక్రమాలు మానవతా దృక్పథం ఉన్నవారు అందరూ వక్కరు చేయాలని కొండయ్య డాక్టర్ బృందం తెలిపారు.

నామినేషన్ ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలి,

●మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 4, 2025: తెలంగాణ

రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో 3వ విడత నామినేషన్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని భీమారం మండలంలో భీమారం, పోలంపల్లి, ఆరేపల్లి గ్రామాలకు భీమారం గ్రామపంచాయతీ, బూర్గుపల్లి, నర్సింగాపూర్ (బి) గ్రామాలకు బూర్గుపల్లి గ్రామపంచాయతీ, దాంపూర్, ధర్మారం, కాజిపల్లి గ్రామాలకు కాజిపల్లి గ్రామపంచాయతీ లలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను భీమారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్, జైపూర్ సి.ఐ. నవీన్ కుమార్, లతో కలిసి సందర్శించి నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు సమర్పించిన పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి క్షుణ్ణంగా పరిశీలించాలని, నిర్ణీత గడువు దాటిన తర్వాత వచ్చే నామినేషన్లను తీసుకోకూడదని, రిజిస్ట్రర్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్లు పరిశీలించి అర్హులు, అనర్హుల జాబితాలో పూర్తి వివరాలతో రూపొందించాలని, ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా నూతన బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాలని తెలిపారు. ఎన్నికల గుర్తుల కేటాయింపులు జాగ్రత్త వహించాలని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు అవసరమైన సామాగ్రి మంచిర్యాల జిల్లాలో అందుబాటులో ఉందని, అవసరం మేరకు వినియోగించుకోవాలని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. అనంతరం భీమారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించి ఆహారం తయారీ సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులను వినియోగించడంతో పాటు సిబ్బంది పరిశుభ్రత నిబంధనలను పాటించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి మా ధ్యేయం-ప్రజాసేవే మా లక్ష్యం : పాయం వెంకటేశ్వర్లు.

కరకగూడెం, 4,(మెట్రో న్యూస్).

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కరకగూడెం మండలంలోని పలు గ్రామపంచాయతీలలో గ్రామపంచాయతీ స్థానిక ఎన్నికల నేపథ్యంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మమేకమై మాట్లాడి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు అలాగే గ్రామస్థాయి సమస్యల పరిష్కారం పై ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్న అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల నమ్మకం అని, అభివృద్ధి ద్యేయంగా ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థులను మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించుకొని గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. గ్రామాల అభివృద్ధి, పారదర్శక పాలన, గృహ నిర్మాణాలు, శుద్ధి నీటి సదుపాయం రోడ్లు-డ్రైనేజీ వంటి కీలక సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరించనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు డాక్టర్. చందా సంతోష్ కుమార్ , మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ , మండల నాయకులు ఎర్ర సురేష్, కునుసోత్ సాగర్, సీనియర్ నాయకులు ఎట్టి నర్సయ్య,కార్యకర్తలు ,మహిళలు, యువకులు ,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ ప్రక్రియలో ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి,

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 24, 2025: తెలంగాణ



రాష్ట్రంలోని సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు 3 విడతలుగా జరగనున్న పోలింగ్ ప్రక్రియలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల కమిషన్ సభ్యులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, జిల్లా పంచాయతీ అధికారులతో పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు- 2025 నేపథ్యంలో పోలింగ్ ప్రక్రియ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని సమర్థవంతంగా అమలు చేయాలని, సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల చివరి విడత నామినేషన్ల ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. 3వ విడతలో నిర్వహించే ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిబంధన 15 ప్రకారం ఎన్నికల ప్రకటన, ఫారాలు జారీ చేయాలని, ఉప సర్పంచ్ ఎన్నిక పరోక్షంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ, ఫారం 14, 20 వినియోగంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియలో నెలకొన్న సమస్యలు, అందిన ఫిర్యాదుల పరిష్కారంపై సత్వరమే చర్యలు తీసుకోవాలని సూచించారు. నివేదికలు, టి - పోల్ ఎంట్రీలు, రికార్డులు, మిస్ మ్యాచ్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో 306 గ్రామపంచాయతీలు, 2 వేల 680 వార్డు సభ్యుల స్థానాలకు 3 విడతలలో ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందని, అధికారులకు, సిబ్బందికి తగు శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. మంచిర్యా జిల్లాలో 6 మంది సర్పంచ్ లు, 268 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని, టి - పోల్ ఎంట్రీ, లు పూర్తిగా మ్యాచ్ అయ్యాయని తెలిపారు. 72 వెబ్ కాస్టింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి, 26 సూక్ష్మ పరిశీలకులను నియమించడం జరిగిందని, పోస్టల్ బ్యాలెట్ సంబంధిత హ్యాండ్లింగ్ పంచాయతీ కార్యదర్శి పరిధిలో ఉంటుందని తెలిపారు. బ్యాలెట్ పాకింగ్ ప్యాకింగ్, నిర్వహణ బాధ్యతలు మండల పరిషత్ అభివృద్ధి అధికారికి కేటాయించడం జరిగిందని తెలిపారు. అధికారుల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని, స్టేజ్ 2 ఆర్. ఓ. ల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. సర్పంచ్ స్థానాల ఎన్నిక మొదటి విడతలో 6 స్థానాలు ఏకగ్రీవం కాగా 3 స్థానాలలో నామినేషన్లు రాలేదని, 81 స్థానాలలో పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అదనపు ఎన్నికల అధికారి, పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, మంచిర్యా జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి గణపతి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వృతి విద్యా కోర్సుల ప్రతిభ పత్రాల అందజేత

●ఎమ్మెల్సీ శ్రీ పాల్ రెడ్డిశుభాకాంక్షలు

ఎల్కతుర్తి, డిసెంబర్ 04 (జనసముద్రం)

హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తి మండలంలో పనిచేస్తున్న ఆదర్శ పాఠశాల ,జూనియర్ కళాశాలలో వృత్తి విద్యా కోర్సుల ఇంటర్న్షిప్ పూర్తిచేసిన విద్యార్థినీ%-%విద్యార్థులకు ప్రతిభ పత్రాల ప్రదాన కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. బ్యూటీ, వెల్నెస్, మీడియా, ఎంటర్టైన్మెంట్ విభాగాలలో ఇంటర్న్షిప్ పూర్తి చేసిన విద్యార్థులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీ పాల్ రెడ్డి శు భాకాంక్షలు తెలుపుతూ ప్రతిభ పత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ,వృత్తి విద్యా కోర్సులు పూర్తి చేసిన యువతకు భవిష్యత్తులో విస్తృతమైన అవకాశాలు నిలిచివున్నాయి. సాంప్రదాయ విద్యతో పాటు జీవనోపాధికి దోహదపడే వృత్తి విద్య విద్యార్థులను మరింతగా సమర్థులుగా తీర్చిదిద్దుతుంది. ప్రభుత్వం కూడా వృత్తి విద్యకు ప్రాధాన్యతను పెంచుతూ అనేక అవకాశాలను అందుబాటులోకి తెచ్చింది. విద్యార్థులు మారుతున్న కాలానుగుణంగా తమను తాము అప్డేట్ చేసుకుంటూ సామాజిక అవగాహనతో ముందుకు సాగాలి” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్, ఏఎంఓ మదన్మోహన్, ఒకేషనల్ టీచర్లు శివకుమార్, కృష్ణవేణి, పిఆర్టియు జిల్లా,మండల బాధ్యులు, ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షుడు బీర్ల ఐలయ్య కు సన్మానించిన

బి రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్

యాదాద్రిభువనగిరి జిల్లా జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా

కాంగ్రెస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా బిర్లా ఐలయ్య గారు పదవి బాధ్యతలు తీసుకున్న సందర్భంగా కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో బొమ్మలరామారం మండలంలో శాలువాతో సన్మానించారు. రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్ ముదిరాజ్ మాట్లాడుతూ బీసీల ముద్దుబిడ్డ జిల్లా అధ్యక్షులు మరియు యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. బొమ్మలరామవరం మండలం ప్రభుత్వ విప్పు జిల్లా అధ్యక్షులు బిర్లా ఐలయ్య విస్తృత పర్యట సర్పంచులు గెలుపు కొరకు అన్ని గ్రామాలకు ప్రచార కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వం చేపడుతున్న పథకాలు ఇవాళ సన్న బియ్యం గాని రేషన్ కార్డులు గాని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రుణమాఫీ 200 యూనిట్లు కరెంటు ఉచితం మరెన్నో సంక్షేమ పథకాలు ప్రజా ప్రభుత్వం ప్రజల కొరకు కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి బలపరిచిన వ్యక్తి గెలిపించుకొని అభివృద్ధి గ్రామాలు అభివృద్ధి జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సామల రవీందర్, జిల్లా జనరల్ సెక్రెటరీ షేక్ వాజీద్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు బత్తిని జితేందర్, డాకూర్ ప్రకాష్, రాజశేఖర్, సురేందర్, రాజు గౌడ్, రవి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను తీర్చిదిద్దుతా..

.

చందుపట్ల ఆదర్శ గ్రామ అభివృద్ధి దే నా దేయం....

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

భువనగిరి మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన చిన్నం కృష్ణవేణి వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బలపరచడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పరిధిలో ఉన్నటువంటి సమస్యలను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో రోడ్లు డ్రైన్లు సిసి రోడ్లు కమ్యూనిటీ హాళ్లు లైబ్రరీ పార్కులు వాటర్ ఫిల్టర్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ గీత కార్మికుల పింఛన్లు వితంతువులు వృద్ధుల వికలాంగుల పింఛన్లు 60 సంవత్సరాలు పైబడిన వారికి వృద్ధాప్య పెంచాలని మంజూరు చేస్తానని ఎమ్మెల్యే సహకారంతో గ్రామము అభివృద్ధి పథంలో ముందు తీసుకెళ్తానని తెలిపారు కాంగ్రెస్ సంక్షేమ పథకాలు 200 యూనిట్ కరెంటు 500 సిలిండర్ గ్యాస్ సన్న రేషన్ బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు మహిళలకు ఉచితంగా ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించిందని తెలిపారు మొదటిసారిగా బీసీ జనరల్ కోటాలో సర్పంచ్ అభ్యర్థి గా చిన్నం కృష్ణవేణి వెంకటేష్ బరిలో ఉన్నానని గ్రామ ప్రజలందరూ నన్ను ఆశీర్వదించి దీవించాలని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుకుంటున్నాను ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల వెంకటేష్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బింగి బిక్షపతి బ్యాంకు డైరెక్టర్ సుబ్బుర్ మహేష్, నరేష్ రెడ్డి,పులి రాజు చిన్నం రవి జముల్ల కుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ అరెస్ట్ మోసాలపట్ల జాగ్రత్త వహించాలి:

(సైబర్ అవగాహన కార్యక్రమంలో మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి).

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 4

మహబూబాబాద్ పట్టణంలోని శ్రీ పాణిని హై-స్కూల్లో ఏర్పాటు చేసిన సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమంలో మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి గారు విద్యార్థులను మరియు స్కూల్ యాజమాన్యాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో సమాజంలో ఎక్కువగా విద్యార్థులు, గృహిణులు, వ్యాపారస్తులు, ఉద్యోగస్తులు ఎక్కువగా ఆన్లైన్ మోసాలకు గురవుతున్నారని అట్టి నేరాలపట్ల జాగ్రత్తగా ఉండాలని, ఎలాంటి ఆన్లైన్/డిజిటల్ అరెస్టులు ఉండవని తెలియపరచినారు. ఇంట్లో తల్లి తండ్రులకు, పెద్దలకు కూడా ఇట్టి నేరాలపట్ల అవగాహన కల్పించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని చెప్పారు, ఒకవేళ ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి మరియు స్థానిక పోలీస్ వారికి పిర్యాదు చెయ్యాలని తెలియపరచినారు, మరియు విద్యార్థులతో కలిసి ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ ప్రతిజ్ఞ చేశారు, మరియు విద్యార్థులయొక్క ఉన్నత భవిష్యత్తు కొరకై విలువైన సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యంతో పాటు సుమారు 100 మంది విద్యార్థులు మరియు సైబర్ క్రైమ్స్ ఎస్సై బి. కరుణాకర్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

అయ్యప్ప నామస్మరణతో ఇరుముడి మహోత్సవం.

పినపాక, డిసెంబర్ 4,జన సముద్రం న్యూస్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పినపాక మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప మాలదారుల ఇరుముడి మహోత్సవం గురువారం వైభవంగా సాగింది. ఈ ఇరుముడి కార్యక్రమాన్ని బయ్యారం సాయిబాబా ఆలయం అర్చకులు, గురు స్వామి ప్రసాద్ శర్మ భక్తిశ్రద్ధలతో, అయ్యప్ప నామ భజనలతో కన్నుల పండుగ గా నిర్వహించడం జరిగింది. మండల కాలం పాటు నియమాల మాలతో కఠిన దీక్షలు చేసిన అయ్యప్ప దీక్షాధారులు హరిహరసుతుడికి ఇష్టమైన ఇరుముడిని గురుస్వామితో కట్టించుకుని ప్రత్యేక పూజలు చేసిన తదుపరి శబరిమల యాత్రకు బయలుదేరారు.

కరీంనగర్‌లో గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్ట భద్రత: సీపీ గౌష్ ఆలం పర్యవేక్షణ

●నామినేషన్ కేంద్రాలు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్ల పరిశీలన

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 4 డిసెంబర్

కరీంనగర్ జిల్లాలో మూడు దశల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పోలీసు కమిషనర్ (సీపీ) గౌష్ ఆలం పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా, మూడవ విడత నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద మరియు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లను సీపీ గురువారంనాడు స్వయంగా పర్యవేక్షించారు.

భద్రతా ఏర్పాట్లు

మూడవ విడత ఎన్నికలు జరగనున్న వీణవంక, జమ్మికుంట, హుజురాబాద్, ఇల్లందుకుంట, సైదాపూర్ మండలాల్లో నిన్నటి నుండి ప్రారంభమైన నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీపీ గౌష్ ఆలం తెలిపారు. నామినేషన్ల దాఖలు ప్రక్రియ ప్రశాంతంగా సాగేందుకు ఏర్పాట్లను ఆయన తనిఖీ చేశారు.

సమస్యాత్మక కేంద్రాల పరిశీలన

ఎన్నికలు సజావుగా సాగేందుకు వీలుగా, సీపీ పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. వీణవంక మండలంలోని చల్లూరు, మామిడాలపల్లిబీ జమ్మికుంట పరిధిలోని జగ్గయ్యపేట,నాగంపేట, వల్భాపూర్‌బీ ఇల్లందుకుంట మండలంలోని టేకుర్తిబీ హుజురాబాద్ మండలంలోని పెద్దపాపయ్యపల్లి, చిన్నపాపయ్యపల్లి వంటి పలు గ్రామాల పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. పోలింగ్ రోజు ఈ కేంద్రాల వద్ద అదనపు పోలీసు బలగాలను మోహరించి, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు.

రౌడీషీటర్లకు సీపీ హెచ్చరిక

శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవారిపై కఠిన చర్యలు: ఎన్నికల నేపథ్యంలో పలువురు రౌడీషీటర్ల ఇళ్లకు స్వయంగా వెళ్లి సీపీ గౌష్ ఆలం హెచ్చరించారు. ఎన్నికల్లో ఎటువంటి శాంతిభద్రతలకు విఘాతం కలిగించకూడదని, సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

బైండోవర్ చర్యలు: ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చినందున, గతంలో నేర చరిత్ర ఉన్న ఎన్నికల నేరస్థులను బైండోవర్ చేస్తున్నట్లు సీపీ తెలిపారు.

పోలింగ్ కేంద్రాల పరిసరాలు కవర్ అయ్యేలా సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని అధికారులకు సీపీ సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తూ, ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ పర్యవేక్షణలో హుజురాబాద్ ఏసీపీ మాధవి, ఇన్స్పెక్టర్లు లక్ష్మీనారాయణ, కరుణాకర్, రామకృష్ణ, ఎస్సైలు ఆవుల తిరుపతి, క్రాంతికుమార్ లతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

జగిత్యాల రూరల్ మండల చర్లపల్లి, బీర్పూర్ మండలం గోండు గూడెం గ్రామాల గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ వార్డు సభ్యుల ఏకగ్రీవం.

జనసముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం (డిసెంబర్ 4)

జగిత్యాల రూరల్ మండల చర్లపల్లి, బీర్పూర్ మండలం గోండు గూడెం గ్రామాలు గ్రామపంచాయతీ ఎన్నికల్లో నామినేషన్ పూర్తయి సర్పంచ్ ఉపసర్పంచ్ వార్డ్ సభ్యులకు ఒక్కో నామినేషన్ రాగా నూతన పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక కాగా ఈరోజు జగిత్యాలలో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారిని ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవగా నూతన పాలకవర్గం సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను శాలువాతో సత్కరించి అభినందించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్

సంజయ్ కుమార్ గారు.

ఈ కార్యక్రమంలో చర్ల పల్లి గోండు గూడెం నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం సర్పంచ్ లు వనిత ఆనంద్,దీపకల్పన రామచంద్రం ఉప సర్పంచ్ లు దుమాల సుమన్, పెంద్రం సీతారం,వార్డు సభ్యులు, KDCC జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు,మాజీ సర్పంచ్ లు దుమాల తిరుపతి,నరేందర్

వచ్చే పుష్కరాలకు ముందే పోలవరం ప్రాజెక్ట్ ప్రారంభం..

●రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు..

●ప్రాజెక్టు పనుల పురోగతి పై సమీక్షా సమావేశం..

●అధికారులకు దిశా నిర్దేశం చేసిన మంత్రి నిమ్మల

ఏలూరు జిల్లా,పోలవరం మండలం, డిసెంబర్ 5 జనసముద్రం న్యూస్ (ప్రతినిధి సురేష్)

ఆంధ్రుల జీవనాడి, రాష్ట్ర ప్రజలకు వరం అయిన పోలవరం ప్రాజెక్టును ముందుగా నిర్ణయించిన గడువు 2027 డిసెంబరు కన్నా ముందుగానే, అదే ఏడాది జరిగే పుష్కరాలు నాటికే పూర్తిచేయాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులను ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టు పనులను, పురోగతిని ఆయన గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడే ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనలు మేరకు పవిత్ర గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేసే విధంగా అధికారులు, ఇంజనీరింగు నిపుణులు, నిర్మాణ ఏజెన్సీలు మరింత చురుగ్గా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశానికి ముందు ప్రాజెక్టు పరిధిలోని గ్యాప్ -1 లో ప్రధాన డ్యామ్ రాక్ ఫిల్లింగ్ పనులు, గ్యాప్ -2 లో డయా ఫ్రం వాల్ నిర్మాణ పనులు, కుడి కాలువ అనుసంధానం పనుల్లో భాగంగా జంట సొరంగాల్లో జరుగుతున్న క్లిష్టమైన లైనింగ్ పనులను మంత్రి స్వయంగా పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులు చెప్పిన సమాధానాలకు, గడువు ఆధారంగా జరుగుతున్న పనులకు పూర్తి సంతృప్తి చెందారు. వారిని మనస్ఫూర్తిగా అభినందించి 2027 డిసెంబరు కంటే ముందుగా పుష్కరాలకు పూర్తి చేస్తే ఒక చరిత్ర సృష్టించిన వాళ్ళమవుతామని ప్రోత్సహించారు.

ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ డయాఫ్రంవాల్ నేటికి 950 మీటర్లు నిర్మాణం జరిగి 75 శాతం పూర్తి చేసినట్లు చెప్పారు. 2014-2019 హయాంలో తెలుగుదేశం ప్రభుత్వం పూర్తి చేసిన 72 శాతం, ప్రస్తుత కూటమి ప్రభుత్వం 17 నెలల కాలంలో పూర్తి చేసిన 12 శాతం పనులు కలుపుకొని నేటికి

పోలవరం ప్రాజెక్ట్ పనులు 88 శాతం పూర్తి చేసినట్లు ఆయన వివరించారు. పోలవరం పనులు జగన్ 5 ఏళ్లలో 2శాతం చేస్తే, నేడు మొదటి ఏడాదిలోనే 12శాతం చేసినట్లు ఆయన చెప్పారు. క్లిష్టమైన టన్నెల్స్ లైనింగ్ తో ఉన్న రైట్ కనెక్టివిటీస్ 82 శాతం, లెఫ్ట్ కనెక్టివిటీస్ 62 శాతం పనులు పూర్తి చేశామన్నారు. బట్రస్ డ్యాం పూర్తి చేసి, వర్షా కాలం లో కూడా ప్రాజెక్టు పనులు ఆగకుండా వేగవంతం చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. 18 నెలలు శ్రమించి నిర్మాణం చేసిన డయాఫ్రం వాల్ ను జగన్ ధ్వంసం చేస్తే , నేడు 900 కోట్లు ఖర్చు పెట్టి వచ్చే ఫిబ్రవరి కల్లా కొత్త డయాఫ్రం వాల్ ను పూర్తి చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు చరిత్రలో ఒక్క ఏడాదిలోనే నిర్వాసితులకు 2వేల కోట్లు ఇచ్చి వారికి అండగా నిలబడిన ఘనత కూటమి ప్రభుత్వానికి, గౌర ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు.

రూ.600 కోట్లతోఎడమ ప్రధాన కాలువ పనులు పూర్తిచేసి 2026 సీజన్ నాటికి అనకాపల్లి వరకు గోదావరి జలాలు తరలిస్తామని స్పష్టం చేశారు. వైసిపి పాలనలో మంత్రులు, ముఖ్యమంత్రి జగన్ సైతం, పోలవరం ఎప్పుడు పూర్తవుతుందో, అసలు పూర్తవుతుందో లేదో కూడా చెప్పలేమని చేతులెత్తేసిన చేతకానితనాన్ని మంత్రి నిమ్మల ఈ సందర్భంగా గుర్తు చేసి ఎద్దేవా చేశారు. జగన్ పాలనలో విధ్వంస మైన పోలవరం ప్రాజెక్టును చంద్రబాబు ఏ రకంగా ట్రాక్ లో పెట్టారో కళ్లకు కట్టినట్లు వివరించారు. ప్రాజెక్ట్ లో ప్రధాన విభాగాల పనులు ఒకదాని తర్వాత ఒకటి కాకుండా సమాంతరంగా చేయటం,సమయం ఆదా చేయడం, సమర్థంగా చేయడం తమ ప్రభుత్వ ప్రత్యేకతగా రామానాయుడు స్పష్టం చేశారు. అలాగే పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు కూడా 2026 డిసెంబరు నాటికి పూర్తి పరిహారం చెల్లించడం, కాలనీలు నిర్మించడం లక్ష్యంగా పెట్టుకుని వడివడిగా అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. అలాగే పోలవరం ప్రాజెక్టు ఆధారంగా నిర్మిస్తున్న హైడల్ పవర్ ప్రాజెక్ట్ పనులు కూడా ప్రాజెక్టుతో పాటు పూర్తి చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. పోలవరం చారిత్రక ప్రాజెక్టును పూర్తి చేయడానికి ఎంతో సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి, గౌరవ ప్రధాని మోడీకి, మాకు అనునిత్యం వెన్నంటి ఉండి ప్రోత్సహిస్తున్న గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయనకు అండగా నిలుస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు రామానాయుడు కృతజ్ఞతలు తెలియజేశారు.

జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు ప్రాజెక్టు పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన అనంతరం ప్రాజెక్టు పనుల పురోగతి, భవిషత్తు కార్యాచరణ, పునరావాసంపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ అడ్వైజరు యం.వెంకటేశ్వర రావు, ఆర్ అండ్ ఆర్ కమీషనరు ప్రశాంతి, ఏలూరు జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటరు వి.అభిషేక్, రంపచోడవరం సబ్ కలెక్టరు శుభం నొక్వాల్, ఈఎన్ సి నరసింహామూర్తి, మేఘా ఇంజనీరింగు సిఓఓ అంగర సతీష్ బాబు, ప్రాజెక్టు జనరల్ మేనేజరు గంగాధర్, ఏపీ ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాసులు. ఇతర ఉన్నత అధికారులు, ఇంజనీరింగు బృందం, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ అభ్యర్థి గెలుపుకై ఇంటింటి ప్రచారం.

బూర్గంపాడు, డిసెంబర్ 4, జనసముద్రం న్యూస్.

సారపాక మేజర్ గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గూగుల్ కిషోర్ శివరాం నాయక్ ని తెలుగుదేశం పార్టీ ,సిపిఎం పార్టీ, సిపిఐ పార్టీ, ఐటిసి పిఎస్పీడీ టాప్ న్ వర్కర్స్ యూనియన్, బలపరిచిన అభ్యర్థిగా కత్తెర గుర్తుకి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని, మిత్రపక్షాలు బలపరిచిన అభ్యర్థి సిపిఎం పార్టీ మడకం లత గుర్తు స్టూల్ గుర్తుపై ఓట్లు వేసి మెజార్టీతో గెలిపించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు కోరారు. సుందరయ్య నగరం,గణేష్ కాలనీ,మసీదు ఏరియా ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం జోరుగా నిర్వహించడం జరిగింది.18 వ వార్డులో ఉన్న ఓటర్లు ఓట్లు వేసి గెలిపించాలని, గెలిపించాల్సిన బాధ్యత ప్రజల పైన ఉందని అన్నారు.నిరంతరం ప్రజల తరపున పోరాడుతూ ఎవరికి ఏ కష్టం వచ్చినా నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న పార్టీ ఏదైనా ఉంది అంటే అది సిపిఎం పార్టీ అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మళ్లీ కృష్ణ, సత్యనారాయణ, కోటేశ్వరావు, గోపాలరావు, పాపినేని సరోజన, అబిదా, ఆర్ లక్ష్మి, పాయం లలిత, పాయం మోహన్ రావు, హుస్సేన్, గుంజి లక్ష్మి, సంధ్య, శైలజ, నూర్జాన్ ,తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రోశయ్య సేవలు చిరస్మరణీయం ,

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 4, 2025:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా పనిచేసిన కొణిజేటి రోశయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాన భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా యువజన క్రీడ సేవల అధికారి హనుమంత్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, ఇతర అధికారులతో కలిసి హాజరై రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక మంత్రిగా ఎన్నో సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేసి రాష్ట్రాన్ని వినూత్న సంస్కరణలతో అభివృద్ధి చేశారని తెలిపారు.. అనంతరం తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా పని చేసి విశిష్ట సేవలు అందించారని తెలిపారు. రాజకీయాలలో స్వచ్ఛమైన వ్యక్తిగా గుర్తింపు పొందారని, రోశయ్య వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. మహనీయుల ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

24/7 న్యూస్ చానల్ లోగో ను ఆవిష్కరణ చేసిన జగిత్యాల శాసనసభ్యులు

జగిత్యాల డిసెంబర్ 04 జన సముద్రం జిల్లా ప్రతినిధి

జగిత్యాల పట్టణ AB కన్వెన్షన్ హాల్ లో కొలుగురి స్టూడియో 24/7 న్యూస్ చానల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని 24/7 న్యూస్ చానల్ లోగో ను ఆవిష్కరణ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కోరుట్ల,సిరిసిల్ల ఇంచార్జీ లు జువ్వాడి నరసింగరావు,సంగీతం శ్రీనివాస్ ,మాజీ జడ్పీటీసీ లు జలపతి రెడ్డి,లింగారెడ్డి, 24/7న్యూస్ ceo శ్రీనివాస్ గౌడ్,చానల్ జగిత్యాల ఇంచార్జీ మల్లేష్,పాక్స్ వైస్ చైర్మన్ బాపిరాజు సురేందర్ రావు,చెట్పల్లి సుధాకర్,పోతునుక మహేష్,ప్రభాత్ సింగ్ ఠాగూర్,చిన్నా రెడ్డి,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత..!

జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిది ,డిసెంబర్ 04

నెహ్రూనగర్ స్థానిక టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. 46 మంది లబ్ధిదారులకు రూ. 38 లక్షల,70వేలువిలువ చేసే నగదు చెక్కులను ఆయన అందజేశారు ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా రాములోరి పౌర్ణమి కళ్యాణం
భక్తులతో కిటకిటలాడిన ప్రాంగణం

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్ డిసెంబర్ 4 :

ప్రసిద్ధ చారిత్రక పుణ్యక్షేత్రమైన ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో పౌర్ణమి సందర్భంగా స్వామివారికి కళ్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం మంగళ వాయిద్యాలతో, వేద మంత్రోచ్చారణలతో మారుమ్రోగింది.

వేద పండితుల ఆశీర్వాదంతో అర్చకులు పవన్, శ్రావణ్‌లు శాస్త్రోక్త పద్ధతిలో సీతారాముల కల్యాణ క్రతువును నిర్వహించారు. ప్రథమంగా పుణ్యాహవచనం, గణపతి పూజ, నవగ్రహ పూజలు నిర్వహించి అనంతరం మంగళసూత్ర ధారణ, జీలకర్ర-బెల్లం ఘట్టం, తళంబ్రాల ఘట్టం వంటి ఘట్టాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ పవిత్ర ఘట్టాన్ని తిలకించేందుకు భక్తులుతరలి వచ్చారు.

తెల్లని పట్టు వస్త్రాలతో, ధగధగలాడే ఆభరణాలతో శోభిల్లుతున్న స్వామి - సీతామాతల అలంకరణ అందరి మనసులను ఆహ్లాదపరిచింది. కళ్యాణం అనంతరం స్వామివారికి మహా మంగళ హారతి, ప్రత్యేక అర్చనలు, నైవేద్య సమర్పణలు ఘనంగా జరిగాయి.

ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్‌తో పాటు టీటీడి అధికారులు, ఆలయ సిబ్బంది, స్థానిక ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆలయ పరిసరాల్లో భక్తుల రాకతో పౌర్ణమి పండుగ వాతావరణం నెలకొంది. చుట్టుపక్కల గ్రామాల నుంచే కాకుండా, ఇతర జిల్లాల నుండి కూడా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. కుటుంబ సమేతంగా హాజరైన భక్తులు స్వామివారి దర్శనం చేసుకున్నారు.

ప్రశాంత వాతావరణంలో అభివృద్ధి జరగాలి..!
మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,డిసెంబర్ 04.

నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పినప్పుడే ఘనమైనా అభివృద్ధి సాధ్యపడుతుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు గురువారం స్థానిక నెహ్రూనగర్ టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొని, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వివిధ సమస్యల పై దాదాపు 30 అర్జీలను ప్రజలు అందజేయగా వాటిని పరిశీలించి,సంబంధితఅధికారులనుపరిష్కరించాల్సింది గా జూలకంటి ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో వైసీపీ అలజడులు సృష్టించాలని చూస్తుందని, అటువంటి చర్యలను

సహించేది లేదు అని ఆయన చెప్పారు.
ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పైన వైద్య శిబిరం డాక్టర్ ఆర్ శ్రీనివాస్

(జన సముద్రం)(రాజుపాలెం)మండలం

కుబాధపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ఆయుష్ వైద్యాధికారి ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల పైన మరియు ఆరోగ్యం పైన అవగాహన సదస్సు మరియు వైద్య శిబిరము నిర్వహించి కాచి వడపోసిన నీటిని త్రాగవలెను వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత వాటి ప్రాముఖ్యత గురించి తెలియపరిచి దోమ కాటు వలన వచ్చే వ్యాధులు ఒకటి మలేరియా రెండు ఫైలేరియా మూడు చికెన్ కన్య 4 డెంగ్యూ 5 సైన్సూ మొదలగు వ్యాధులు వస్తాయని వాటి నివారణ తెలియపరచి దినచర్య రుతు చర్య యొక్క ప్రాధాన్యత శీతాకాలంలో వచ్చే వ్యాధులు స్క్రబ్ వాటి నివారణ తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియపరిచి విద్యార్థిని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి చర్మవ్యాధులకు సీజనల్ వ్యాధులకు మరియు వ్యాధి నిరోధక శక్తి పెంచుకోవడానికి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఆయుష్ మందులను అందరికీ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మస్తానమ్మ ప్రధానోపాధ్యాయురా లు. శ్రీనివాసరావు రామకృష్ణ ఎల్జిబెత్ ఆదిలక్ష్మి ఉపాధ్యాయులు పాల్గొని ఆయుష్ మందులను పంపిణీ. చేయడం జరిగింది .ఆయుష్ సిబ్బంది కాంపౌండర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు

పోలేరమ్మ తల్లి సేవలో జూలకంటి..!

జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ,డిసెంబర్ 04

మండల పరిధిలోని మంచికల్లు గ్రామంలో కొలువుదీరిన గ్రామదేవతశ్రీ పోలేరమ్మ తల్లి తిరుణాల మహోత్సవాన్ని పురస్కరించుకుని అమ్మవారికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డివిశేష పూజలు జరిపించారు.
గురువారంగురజాలఎమ్మెల్యేయరపతినేని శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా, ఎస్పీ కృష్ణారావులతో కలిసి అమ్మవారికి సారె సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.
అనంతరం పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు వారు పాల్గొన్నారు.

ఈకార్యక్రమంలోకూటమిపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి ప్రత్యేక పూజలుచేసిన
ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

జనసముద్రంన్యూస్, కారంపూడి , డిసెంబర్ 4

శ్రీ దత్తాత్రేయ స్వామి వారి జయంతిని పురస్కరించుకొని పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండల పరిధిలోని ఒప్పిచర్ల గ్రామంలో కొలువుదీరిన శ్రీ ధన మల్లికార్జునస్వామి వారి ఆలయంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి గురువారం మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశేష అభిషేకాలతో స్వామివారిని సేవించారు. ఆలయ వేదపండితులు ఎమ్మెల్యే ను పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతించి.., సన్మానించారు. ఈ పూజా కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి పంగులూరు పుల్లయ్య దంపతులు, మండల కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుడివాడలో డి.డి.ఓ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే.

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. నవంబర్.04.

ప్రజల మంచి కోసమే పంచాయతీరాజ్ వ్యవస్థలో సంస్కరణలు:గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము
గుడివాడలోడి.డి.ఓ కార్యాలయాన్ని ప్రారంభించిన... ఎమ్మెల్యే
పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం ద్వారా... అభివృద్ధి పథంలో గ్రామాలు: ఎమ్మెల్యే రాము

గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మరింత మంచి చేసేందుకేడిప్యూటీసీఎంపవన్‌కళ్యాణ్‌పంచాయతీరాజ్ వ్యవస్థలో సంస్కరణలు తీసుకొచ్చారని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం ద్వారా గ్రామాలు ప్రగతి పథంలో ముందుకు సాగుతాయన్నారు.

గుడివాడ పట్టణం పోస్ట్ ఆఫీస్ రోడ్డులో గల ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన గుడివాడ డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గురువారం ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే రాముకు అధికారులు గౌరవ స్వాగతం పలికారు.

డి.డి.ఓ కార్యాలయం ప్రారంభించిన అనంతరం, పూజా కార్యక్రమాలు నిర్వహించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డి.డి.ఓ సునీత శర్మకు శుభాకాంక్షలు చెప్పిన ఎమ్మెల్యే రాము... విధి విధానాలు అడిగి తెలుసుకొని, జీవో కాపీలను పరిశీలించారు. కార్యక్రమంలో భాగంగా చిత్తూరులో జరుగుతున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సభను

ప్రత్యక్ష ప్రసారం ద్వారా ఎమ్మెల్యే రాము మరియు అధికారులు తిలకించారు.

ఈసందర్భంగాఎమ్మెల్యేరామమీడియాతోమాట్లాడారు .నేడు పంచాయతీరాజ్ వ్యవస్థకు సుధీనమన్నారు. గ్రామాలు మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగేలారాష్ట్ర వ్యాప్తంగా 77 డి.డి.ఓ. కార్యాలయాలు నేటినుండిప్రజలకుఅందుబాటులోకి వచ్చాయన్నారు. గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మంచి చేసేందుకు అధికారులందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామన్నారు.

ప్రజలకు మంచి చేసేలా పంచాయతీ రాజ్ వ్యవస్థలో పెద్ద మార్పు తీసుకొస్తూ, నూతన ఒరవడి సృష్టించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఎమ్మెల్యే రాము ధన్యవాదాలు తెలిపారు.

గుడివాడ డి డి ఓ సునీత శర్మ మాట్లాడుతూ.... ప్రజా ప్రతినిధులు, అధికారులను సమన్వయం చేసుకుంటూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. రెవెన్యూ డివిజన్ కార్యాలయాలకు సమాంతరంగా,పంచాయతీరాజ్‌వ్యవస్థలనుపర్యవేక్షించేలాడిడిఓపోస్టులనుప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు.

డి డి ఓ కార్యాలయంతో పాటు ఆర్డబ్ల్యూఎస్ భవనంలోఏర్పాటు చేసిన,డివిజనల్ పంచాయతీరాజ్ అధికారి కార్యాలయం,అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డ్వామా కార్యాలయాలను గుడివాడ స్పెషల్ ఆఫీసర్ నరసింహులు ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, డి ఎల్ పి ఓ సంపత్ కుమారి, మున్సిపల్ కమిషనర్ ఎస్. మనోహర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, గుడివాడ మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, గుడివాడ జడ్పిటిసి గోళ్ల రామకృష్ణ, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుడివాడ జోన్స్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, గుడివాడ ఎండిఓ విష్ణు ప్రసాద్, డివిజన్ పరిధిలోని ఆరు మండలాల ఎండివోలు, ఏడు మండలాల డిప్యూటీ ఎండివోలు, పంచాయతీరాజ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రామవరం పీహెచ్ సి ని అకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి
సిబ్బంది గైర్హాజరు, సేవల లోపాలపై ఆగ్రహం.

జనసముద్రం న్యూస్:అనపర్తి,కర్రిదుర్గారెడ్డి, డిసెంబర్:04:

అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి రామవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించేందుకు గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఉదయం 9:35కి పీహెచ్ సికి చేరిన ఎమ్మెల్యే, అక్కడ వైద్యులు-సిబ్బంది ఎవరూ లేని పరిస్థితిని గమనించారు.మొత్తం 16 మందిలో కేవలం 5 మంది మాత్రమే హాజరయ్యారని,తన వచ్చాక 20-25 నిమిషాల తర్వాత మిగతా సిబ్బంది చేరుకున్నారని ఆయన మండిపడ్డారు.గ్రామస్థులు ఇటీవల వెలిబుచ్చిన "వైద్య సేవలు సరిగా లేవు,మందులుఅందుబాటులో లేవువంటి ఫిర్యాదులు పరిశీలించాక,పరిస్థితి మరింత దారుణంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు.

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపై కూడా నల్లమిల్లి ఆగ్రహం వ్యక్తం చేశారు.ముఖ్యంగా వికలాంగ ధృవీకరణపత్రాలతప్పుడుమంజూరునుసరిచేయాల్సిన ఉన్నతాధికారులే వాటిని సమర్థించే ప్రయత్నం చేయడం ఆమోదించదగిన విషయం కాదని స్పష్టం చేశారు.ఈ అంశాన్ని ముందుగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి, అవసరమైతే ముఖ్యమంత్రికి తీసుకెళ్తానని, ఇంకా పరిష్కారం రాకపోతే అసెంబ్లీలో జిల్లా అధికారులపై ప్రివిలేజ్ మోషన్ ఇవ్వడానికీ సిద్ధమని తెలిపారు.

రాష్ట్ర-కేంద్ర ప్రభుత్వాలు ఆరోగ్య రంగానికి భారీ నిధులు కేటాయిస్తున్నప్పటికీ, అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆరోగ్య వ్యవస్థ దెబ్బతింటోందని, ఇది ఎట్టి పరిస్థితుల్లోనూసహించబోమనినల్లమిల్లిహెచ్చరించారు.రామవరం పీహెచ్ సి వ్యవహారాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి చర్చించడం జరుగుతుంది ఎమ్మెల్యే తెలిపారు.

శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు వార్షిక ధనుర్మాస మహోత్సవములు.

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. నవంబర్.04.

గుడివాడ పట్టణం పాటిమీద జగన్నాథపురం లో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు వార్షిక ధనుర్మాస మహోత్సవములు ది.16.12.25 నుండి ది.14.01.26 వరకు నిర్వహించు సందర్భములో ఈరోజు దేవస్థాన ప్రాంగణం యందు ఆలయ కార్య నిర్వహణ అధికారి కందుల వేణుగోపాలరావు మరియు ఉత్సవ కమిటీ చైర్మన్ లింగం శివరామ ప్రసాద్ చిట్టిబాబు మరియు కమిటి సభ్యులు ఆధ్వర్యంలో కార్యక్రమ వివరములను తెలియజేయు ముందస్తు కరపత్రము ఆవిష్కరించడం జరిగి ఉన్నది.

ఈ సందర్భంగా కార్యనిర్వాహణాధికారి కందుల వేణుగోపాలరావు మాట్లాడుతూ ది.16.12.25 వ తేది మధ్యాహ్నం 12:55 నిమిషం లకు ధనుర్మాస వ్రతం ప్రారంభించబడింది అని

ఈ కార్యక్రమమునకు గుడివాడ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు విరివిగా పాల్గొని శ్రీ స్వామి అమ్మవార్ల కరుణా కృపా కటాక్షములను పొందవలసినదిగా తెలియజేసినారు. ఈ ధనుర్మాసం నెల రోజుల్లో అష్టోత్తర శతనామార్చిన పూజ నిమిత్తం రూ.500/- దేవస్థాన కార్యాలయం నందు చెల్లించి గోత్రనామములు నమోదు చేయించుకోవలసినదిగా తెలియజేసినారు. ది.30.12.25 ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం మరియు 13.01.26 శ్రీ గోదా శ్రీనివాసులుకళ్యాణంనిర్వహించబడును తెలియజేసి నారు.

మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రూ. 1.50 లక్షల విలువైన సిమెంట్ బెంచీల వితరణ.

గన్నవరం డిసెంబర్ 4 (జనసముద్రం ప్రతినిధి సురేష్)

కృష్ణాజిల్లా గన్నవరం లో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సిమెంట్ బెంచీల వితరణ జడ్పీహెచ్ఎస్ బాయ్స్ గ్రౌండ్ నందు 11 పోలీస్ స్టేషన్ వద్ద 2 సబ్ కోర్టు వద్ద 1 సబ్ రిజిస్టర్ ఆఫీస్ వద్ద 1 గాయత్రి గుడి ప్రాంగణం వద్ద 1 స్పందన వికలాంగుల స్కూలు నందు 2 రైతు బజార్ నందు 2 ఫైర్ ఆఫీస్ నందు 1 రిటైర్డ్ ఎంప్లాయిస్ ఆఫీసు నందు 2 కోర్టు ప్రాంగణం ముందు 1 మొత్తం 23 సిమెంట్ బెంచీలను 1,50,000 విలువ గలిగిన సిమెంట్ బెంచ్ లు ఒక్కొక్క సిమెంట్ నుంచి 6500 రూపాయలు, దాతల సహాయంతో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడమైనది దాతలు మదుపల్లి బాలకృష్ణమూర్తి, కర్ర వరప్రసాద్, వీసం ప్రసాదరావు, పువ్వల ఆదినారాయణ, కనకాల

వెంకటేశ్వరరావు, ముక్కామల సుబ్బారావు, గన్నె వెంకటరావు,సయ్యద్‌లాల్,వివికృష్ణమోహన్,పొట్లూరి రామకృష్ణారావు,విశ్రాంత ఉపాధ్యాయులు సాంబశివ రెడ్డి, ఈ కార్యక్రమం ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ముఖ్యంగా వృద్ధులు, ప్రజలు సేద తీరడానికి వీలుగా ఈ బెంచీలను ఏర్పాటు చేసినట్లు సంస్థ సభ్యులు తెలిపారు.

ఈగొప్ప కార్యక్రమానికి సహకరించిన దాతలందరికీ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది.
ఈబెంచీల వితరణ కార్యక్రమం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యుల పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించబడింది.

అంగరంగ వైభవంగా కడియాల లలిత్ సాగర్ జన్మదిన వేడుకలు
అభిమాన నాయకునికి టిడిపి శ్రేణుల శుభాకాంక్షలు సందడి వాతావరణం

దొనకొండ డిసెంబర్ 4 జనసముద్రం :

మండలంలో తెలుగుదేశం పార్టీ యువ నేత డైనమిక్ లీడర్ అందరి అభిమాన నాయకుడు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ జన్మదిన వేడుకలు గురువారందొనకొండలో కోలాహలంగాజై కడియాల జై గొట్టిపాటి అంటూ నినాదాలతో మారుమోగించి అందరికీ అభిమాన పాత్రుడుగా ఉంటూ దరిశి అభివృద్ధిలో ముందుంటున్న అభిమాన నాయకుడు కడియాల లలిత సాగర్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు దొనకొండ మండలం తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మోడీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దొనకొండ మండల టిడిపి నాయకులు షేక్ ఫయాజ్ వార్డ్ కౌన్సిలర్లు, క్లస్టర్లు, యూనిట్ బూత్ ఇంచార్జులు,వివిధహోదాల్లోఉన్న టిడిపి నాయకులు జనసేన,బిజెపినాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

హరి నాయక్ సన్మానించిన తహసిల్దార్ బి కిరణ్ కుమార్.

జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,డిసెంబర్ 04

పల్నాడు జిల్లా గురజాల డివిజన్ పరిధిలో సర్వేల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికలలో గురజాల డివిజన్ పరిధిలోని జిల్లా ప్రెసిడెంట్ గా పిడుగురాళ్ల మండల సర్వేయర్ జి.వెంకటేశ్వర్లను ఎన్నుకున్నారు

అదేవిధంగా ఉపాధ్యక్షుడిగా మాచర్ల మండలం కొప్పునూరుగ్రామసర్వేయర్మూడవహరినాయకును ఎన్నుకున్నట్లు అధికారులు తెలిపారు.

ఈ సందర్భంగా మాచర్ల తహసిల్దార్ కిరణ్ కుమార్ కొప్పునూరు గ్రామ సర్వే మూడవత్ హరి నాయక్ ను సన్మానించారు.

నిజాయితీ నిబద్ధతకు నిలువుటద్దం

కుందుర్పి డిసెంబర్ 4 జనసముద్రం న్యూస్ :

మండలంపరిధి లోని అండేపల్లి గ్రామంలో కంసలి అనసూయమ్మ వయస్సు రీత్యా గురువారం చనిపోవడం తో , ఆమె వారసులు ఎవరు లేనందున , ఎస్ఐ లోకేష్ కుమార్ తన స్వంత నిధులతో అంత్యక్రియలు జరిపించారు..

మానవుడి దైనందిక జీవితంలో , హిందూ మత సంప్రదాయ సిద్ధాంతం ప్రకారం పుట్టుక ఎంత పవిత్రమైనదో, చావు కూడా అంతే ప్రాముఖ్యత సంతరించుకుందని ఆయన అన్నారు. ప్రాణం వదిలి భౌతికంగా లేకపోయినప్పటికీ , వారి ఆత్మ కొంత సమయం వరకు సంచరిస్తూ ఉంటుందని ఆధ్యాత్మిక నిపుణులు తెలియజేస్తుంటారని ఆయన చెప్పారు.అనాథ మృత దేహాలకు అంత్యక్రియలు జరపడం కూడా ఒక మంచి కార్యక్రమమేనని, ఆ కార్యక్రమాన్ని ఎస్ఐ లోకేష్ కుమార్ నిర్వహించడం గర్వించదగ్గ విషయమని ఆ గ్రామస్తులు కొనియాడారు.ఎస్ఐ లోకేష్ కుమార్ వృత్తి ధర్మాన్ని పాటిస్తూ మండలంలో శాంతి భద్రతలను కాపాడుతూ, పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని తన వంతు చేయూత నిచ్చి ,సేవలను అందిస్తున్న నేపథ్యంలో మండల ప్రజలు ప్రశంసనిస్తున్నారు.

దత్తా సాయి పంచవతార మహా పీఠాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 4 ద్వారకాతిరుమల .

నల్లజర్ల మండలం దూబచర్ల లో దత్త జయంతి ఉత్సవాలు పురస్కరించుకుని సందర్భంగా దత్త సాయి పంచవతార మహాపీఠం ఆలయానికి గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు గురువారం ఉదయం విచ్చేశారు.వారికి ఆలయ అధికారులు,పండితులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. పండితులు వేద ఆశీర్వచనాలు , శేష వస్త్రాన్ని సమర్పించారు.ఆయనతోపాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శనంలో పోలవరం శాసనసభ్యులుచిర్రి బాలరాజు

జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతి నిది

గురువారం ఉదయం వైకుంఠం ద్వారం ద్వారా స్వామివారి మూలవిరాట్ దర్శనం పొందారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమం, సమృద్ధి, పంటల పుష్కల దిగుబడులు, అభివృద్ధి కార్యక్రమాల విజయవంతం కోసం ప్రత్యేక శాంతి–సౌభాగ్య పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా దేవస్థాన పండితులు ఎమ్మెల్యే గారికి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు, అర్చక స్వాములు దర్శన కార్యక్రమం నిర్వహణలో తోడ్పాటును అందించారు.

అనంతరం మీడియాతో మాట్లాడినఎమ్మెల్యే చిర్రి –

"పోలవరం ప్రాంత ప్రజల కోసం శ్రీవారి సేవలో ప్రత్యేక ప్రార్థనలు చేశాను. అభివృద్ధి పనులు వేగంగా సాగేందుకు, రైతులకు మంచి ధరలు, యువతకు అవకాశాలు, గిరిజన ప్రాంతాల పురోభివృద్ధి కోసం స్వామివారి అనుగ్రహం కోరాను" అని చెప్పారు.

ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి 11 వ ఒంటిమిట్ట మహా పాదయాత్ర షెడ్యూలు

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, డిసెంబర్4:

05.12.2025 శుక్రవారం ఉదయం 09.00 గంటలకు నుంచి రాజంపేట మండలం ఆకేపాడు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీదేవి భూదేవి సమేత కల్యాణోత్సవం అనంతరం అన్నదాన ప్రసాదం 06.12.2025 శనివారం ఉదయం 06.00 గంటలకు ఆకేపాడు దేవాలయ సముదాయం నుండి 11 వ ఒంటిమిట్ట మహా పాదయాత్ర ప్రారంభమవుతుంది

ఉదయం 08.00 గంటలకు నందలూరు మండలం ఆల్విన్ ఫాక్టరీ దగ్గర అల్పాహారం

మధ్యాహ్నం 12.00 గంటలకు ఒంటిమిట్ట మండలం నడింపల్లి దగ్గర ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం దగ్గర భోజనం

సాయంత్రం 04.00 గంటలకు శ్రీ ఒంటిమిట్ట కోదండ రామ స్వాముల వారిని దర్శనం చేసుకోవడం జరుగుతుంది.

గమనిక: 23 వ తిరుమల మహా పాదయాత్ర ప్రభుత్వం వారు అన్నమయ్య కాలిబాటలో పాదయాత్ర అనుమతి ఇవ్వని కారణంగా రద్దు చేయడం జరిగింది.

వైసీపీలో కార్యకర్తలందరికీ సముచిత స్థానం కల్పిస్తాం - బిడిజాన అప్పారావు.

జనసముద్రం న్యూస్ డిసెంబర్,తేది4

అల్లూరి జిల్లాకొయ్యూరు మండలం రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి తిరిగి అధికారంలోకి వస్తుందని కొయ్యూరు మండల వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు బిడిజాన అప్పారావు ధీమా వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడేరు శాసనసభ్యులు మరియు అల్లూరి జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు మత్సరాస విశ్వేశ్వరరాజు ఆదేశాల మేరకు పార్టీ బలోపేతానికి శ్రమిస్తున్న ప్రతి కార్యకర్తకు రానున్న రోజుల్లో తప్పకుండా సముచిత స్థానం కల్పిస్తామని,వైఎస్ఆర్సీపీ ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదని, లక్షలాది కార్యకర్తల కుటుంబమని,పార్టీ కోసం రాత్రింబవళ్లుకష్టపడేకార్యకర్తలేతమనిజమైనబలంఅని పేర్కొన్నారు.ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ఏవొక్క కార్యకర్తల్లో ఎలాంటి నిరుత్సాహం లేదని,ఇంకా రెట్టింపు ఉత్సాహంతో పార్టీ కోసం పనిచేస్తున్నారని,గడిచిన ఐదేళ్లలో వైఎస్.జగన్ మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తే,పార్టీ మరోకసారి ఘన విజయం సాధించడం ఖాయం అని విశ్వాసం వ్యక్తం చేశారు.అలాగే ఈ ఎన్నికల్లో కొయ్యూరు మండలం నుండి కూడా వైఎస్ఆర్సీపీ అభ్యర్థి భారీ మెజారిటీతో గెలుస్తాడని, అధికారం మరోసారి వైఎస్ఆర్సీపీదేనని బిడిజాన అప్పారావు ధీమా వ్యక్తం చేశారు.

కొనిజేటి రోశయ్య సేవలు ఎనలేనివి : ఆర్యవైశ్య ప్రముఖులు

జనసముద్రంన్యూస్,మాచర్ల, పల్నాడు జిల్లా, డిసెంబర్ 4

ఉమ్మడిఆంధ్రప్రదేశ్మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు రాష్ట్ర మాజీ గవర్నర్ స్వర్గీయ కొణిజేటి రోశయ్య నాలుగో వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా మాచర్ల మున్సిపల్ మాజీ చైర్మన్ పోలూరి నరసింహారావు మాట్లాడుతూ...ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో రోశయ్య కు గొప్ప చరిత్ర ఉందన్నారు. వాసవిక్లబ్రీజియన్ చైర్మన్ ఓరుగంటి చెన్నకేశవరావు మాట్లాడుతూ.. అసెంబ్లీలో 17 సార్లు ఆర్థిక బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.

ముఖ్యంగా పల్నాడు రైతాంగం కోసం దుర్గి లో మిర్చి యార్డ్ నిర్మాణానికి నాంది పలికిన మహానేత రోశయ్య అన్నారు. మున్సిపల్ కౌన్సిలర్ పోలా శ్రీనివాసరావు,వాసవిక్లబ్మాచర్లచెన్నకేశవవ్యవస్థాపక అధ్యక్షులు తిరువీధి వెంకట నాగేశ్వరరావు, సింగాల సుధాకర్ రెడ్డి, కంభంపాటి అమర్, చుండూరు సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అంతర్గత రహదారుల అభివృద్ధికి కృషి : యార్లగడ్డ

రూ. 90 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే

గన్నవరం : జనసముద్రం ప్రతినిధి సురేష్

గత ప్రభుత్వ హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన గ్రామాల్లోని అంతర్గత రహదారుల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నట్లు ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడు గ్రామంలో రూ. 90 లక్షలతో కొత్తగా నిర్మించిన రెండు సిమెంట్ రోడ్లను గురువారం ఉదయం యార్లగడ్డ ప్రారంభించారు. గ్రామంలోని జాతీయ రహదారి నుండి సీబీఎస్సీ చర్చి వరకు ఎనర్జీ ఎస్ నిధులు రూ.40 లక్షలు, గ్రామపంచాయతీ రూ.25 లక్షల నిధులతో చేపట్టిన సిమెంట్ రోడ్డును,ఎస్సీ కాలనీలో జిల్లా పరిషత్ నిధులు రూ.10 లక్షలు మండల పరిషత్ నిధులు రూ.15 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును యార్లగడ్డ ప్రారంభించారు.

ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ

అద్వాన్నంగా మారిన రహదారుల అభివృద్ధికి తమ ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. ఎన్ఆర్ ర్జీఎస్ నిధులు తో గ్రామాల్లో అంతర్గత రహదారులను సిమెంట్ రోడ్లుగా అభివృద్ధి చేస్తున్నట్లు యార్లగడ్డ తెలిపారు.

ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యే వెంకట్రావు దృష్టికి తీసుకురాగా స్పందించిన ఆయనసమస్యలనువేగవంతంగాపరిష్కరించాలనిఅధికారులుఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, గ్రామ సర్పంచ్ సర్నాల గంగారత్నం, మండల టిడిపి అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు, టిడిపి నాయకులు బొప్పన హరికృష్ణ, సర్నాల బాలాజీ, కోనేరు నాని, పోలిశెట్టి రమణ, పరుచూరి నరేష్, కొలకలూరి కుమార్, జనసేన నాయకులు అల్లిన మహేష్, బిజెపి నాయకులు ఫణి తదితరులు పాల్గొన్నారు.

ఆపద్బాంధవుడు ఎమ్మెల్యే యార్లగడ్డ, రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడికి తక్షణ సహాయం



హనుమాన్ జంక్షన్ : జనసముద్రం ప్రతినిధి సురేష్

రోడ్డు ప్రమాదంలో గాయపడి వైద్యశాలలో చికిత్స పొందేందుకు డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న యువకుడి పాలిట ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆపద్బాంధవుడులా నిలిచి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి సాయం అందజేశారు.

బాపులపాడు మండలం తిప్పనగుంట గ్రామానికి చెందిన ముత్రాల ప్రవీణ్(24) గత నెల 28 వ తేదీ గుడివాడ సమీపంలోని నాగారప్పాడు వంతెన వద్ద కారు ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన యువకుడిని గుడివాడ ప్రభుత్వాసుపత్రిలో చేర్చగా మెరుగైన వైద్యం కోసం విజయవాడలోని స్వర హాస్పటల్ కు తరలించారు. క్షతగాత్రుడికి తక్షణమే ఆపరేషన్ చేయాలని నాలుగు లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని వైద్యులు కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ప్రవీణ్ కుటుంబ సభ్యులు కాకులపాడు ఛానల్ డిసి చైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్ ను కలిసి ప్రభుత్వం నుండి సహాయం అందించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. సమస్యనురాజేష్ప్రభుత్వవిప్,గన్నవరంశాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించినఆయనస్వర హాస్పటల్ యాజమాన్యంతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించవలసిందిగా ఆదేశించారు. వైద్యచికిత్సకు సాయం మంజూరు చేయాలని ముఖ్యమంత్రి సహాయానిదికి సిఫార్సు చేయటంతోపాటు ఎల్ ఓ సి మంజూరయ్యేంతవరకు ముఖ్యమంత్రి సహాయ నిధి కార్యాలయంతో సంప్రదింపులు జరిపారు.

యార్లగడ్డ సిఫార్సు మేరకు రూ. 3 లక్షలు సీఎం సహాయ నిధి నుండి మంజూరు అయ్యాయి. గురువారం ఉదయం ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ఓసిని ప్రవీణ్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే వెంకట్రావు అందజేశారు.

ఈసందర్భంగాప్రవీణ్కుటుంబసభ్యులు మాట్లాడుతూ తమ కుటుంబం పాలిట యార్లగడ్డ వెంకట్రావ్ ఆపద్బాంధవుడులా నిలిచి మెరుగైన వైద్యం అందేటట్లు చూడడమే కాకుండా,రూ. 3 లక్షల సాయంఏర్పాటుచేసి, ఆదుకున్నందుకు వెంకట్రావుకు రుణపడి ఉంటామని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కాకులపాడు ఛానల్ డిసి చైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్, తిప్పనగుంట గ్రామ పాలకేంద్రం ప్రెసిడెంట్ బుద్దాల రంగారావు, కొడాలి చిట్టిబాబు, వేకూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు

పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం చర్యలు : యార్లగడ్డ



గన్నవరం : జనసముద్రం ప్రతినిధి సురేష్

పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ పేర్కొన్నారు. గురువారం ఉదయం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్తూరు జిల్లాలో నూతనంగా నిర్మించినడివిజనల్అభివృద్ధిఅధికారి కార్యాలయంతో పాటు రాష్ట్రంలో నూతనంగా నిర్మించిన మొత్తం 77 డిడిఓ కార్యాలయాలయ భవనాలను లాంచనంగా వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడు గ్రామ సచివాలయ-3 లో నూతనంగా నిర్మించిన డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని ఎమ్మెల్యే వెంకట్రావు ప్రారంభించారు. అనంతరం డి డి ఓ, డిఎల్పిఓ, ఏపీఓ, సిబ్బంది గదులను పరిశీలించారు.

తదనంతరం డి డి ఓ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు తమ ప్రభుత్వం పలు సంస్కరణలు తీసుకొచ్చినట్లు చెప్పారు. ఇందులో భాగంగా కొత్తగా ప్రారంభించిన డి డి ఓ కార్యాలయాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు, వారికి సంబంధించిన వివిధ రకాల పనుల కోసం జిల్లా కేంద్రానికి రాకుండా డివిజనల్ స్థాయిలో ఏర్పాటుచేసిన డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాల వద్దకు రావాలన్నారు.

ప్రజలుఈఅవకాశాన్నిసద్వినియోగంచేసుకోవాలన్నారు. ఆ కార్యాలయంలో డిడిఓ తో పాటు డివిజనల్ పంచాయతీ అధికారి, ఉపాధి హామీ సహాయ ప్రాజెక్టు అధికారి, సంబంధిత అధికారుల సిబ్బందికి వసతి కల్పించడం జరిగిందన్నారు. అంతేకాకుండా డి డి ఓ కు కొన్ని విధులు కేటాయించారని అందులో ముఖ్యంగా డివిజన్ స్థాయిలోని అన్ని ప్రభుత్వ శాఖల వారి సమన్వయంతో అభివృద్ధి సాధించాలన్నారు. వారు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రభుత్వ పథకాలను సజావుగా అమలు అయ్యేలా చూడాలన్నారు.

మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో పాటు అన్ని విభాగాలపై పరిపాలనాపరమైన అధికారాలు వారు కలిగి ఉంటారన్నారు. డివిజన్లో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించుటకు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించాలని యార్లగడ్డ సూచించారు.

డిడిఓ కార్యాలయం ద్వారా సంక్షేమ పథకాల అమలు చేయడం సులభతరం అవుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో డిడిఓ పద్మజ, గన్నవరం ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, గ్రామ సర్పంచ్ సర్నాల గంగారత్నం, మండల టిడిపి అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు, టిడిపి నాయకులు సర్నాల బాలాజీ,బొప్పనహరికృష్ణ,పరుచూరినరేష్ తదితరులు పాల్గొన్నారు.